పొత్తూరు లక్ష్మీ భవానీ మృత్యుంజయశర్మ M.A.
తెలుగు పండిట్, ఆగమవర
శ్రీ భ్రమరాంబా ఆస్ట్రో సెంటర్
శివాలయం రోడ్, పెదకాకాని.
సెల్ : 9290570278, 8074884835

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక
email : lakshyam2013@gmail.com
ఎడిటర్ ఇన్ చీఫ్ - మధుసూదనరావు చల్లా
R.N.I. No. APTEL/2013/48712

ప్రొ॥ తోటకూర జ్యోతి Cell: 93900 68329 99125 83022
రైతు మిల్క్ డైరీ
మావద్ద : పాలు, పెరుగు, వెన్న, నెయ్యి, పన్నీరు, పాల పదార్థములు లభించును.
వివాహాది శుభకార్యములకు ఆర్డర్లపై సప్లయి చేయబడును.
జనసేనా పార్టీ ఆఫీస్ వద్ద, బైపాస్‌రోడ్, లాల్‌పురం, గుంటూరు రూరల్.
'కుండ పెరుగు' మా ప్రత్యేకత

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి : 12 సంచిక : 181 శుక్రవారం 08-08-2025 పేజీలు : 8 వెల :3/-
LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only




## 31న చైనాకు మోడీ

పధాని నరేంద్రమోదీ ఈ ఆగస్టు 31 నుంచి చైనాలో పర్యటించనున్నారు. ఆగస్టు 31,సెప్టెంబర్ 1 తేదీల్లో జరిగే షాంఘై సహకార సంస్థ శిఖరాగ్రసభలో ప్రధాని పాల్గొంటారు. 2019 తర్వాత ప్రధాని చైనాలో పర్యటించడం, ముఖ్యంగా 2020లో గల్వాన్ లోయలో ఘర్షణ తర్వాత ఆ దేశంలో పర్యటించడం ఇదే ప్రథమం. మోదీ చైనాలోని తియాంజిన్ ను సందర్శిస్తారు. రష్యానుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బ్రిక్స్ దేశాలను టార్గెట్ చేస్తున్న సమయంలో ప్రధాని మోదీ చైనా పర్యటన ప్రత్యేకత సంతరించుకుంది. షాంఘై సహకార సంస్థ శిఖరాగ్రసభకు హాజరయ్యేముందు ప్రధాని మోదీ ఆగస్టు 30న జపాన్ ను సందర్శించనున్నారు. టోక్యోలో జపాన్ ప్రధాని ప్యూమియో కిషిడాతో కలిసి. భారత %-% జపాన్ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటారు. అక్కడి నుంచి ఆయన నేరుగా చైనా వెళ్తారని అధికార వర్గాలు తెలిపాయి.

## ఐర్లాండ్‌లో భారత సంతతి బాలికపై అమానుష దాడి




ఐర్లాండ్‌లో అత్యంత అమానుష రీతిలో జాత్యాహంకార దాడి జరిగింది. ఇక్కడి వాటర్‌ఫోర్డ్‌లో ఆరేండ్ల భారతీయ సంతతి బాలిక తన ఇంటి ముందు ఆటుకుంటూ ఉండగా బాలలు కొందరు సైకిళ్లపై వచ్చి దాడి జరిపారు. తిట్లకు దిగి, ఐర్లాండ్ వీడి, ఇండియాకు వెళ్లు అంటూ ఈ పాప మర్మాయవ ప్రాంతంలో సైకిళ్లతో బలంగా మోదారు. ఐర్లాండ్‌లో భారతీయ సంతతి పసివారిపై ఇటువంటి జాత్యాహంకార దాడి కేసు నమోదు కావడం ఇదే మొదటిసారి. ఇంతకు ముందు పలుచోట్ల భారతీయులపై అనేక రకాల దాడులు జరిగాయి. తన స్నేహితులతో కలిసి ఇంటి ముందే ఆడుకుంటూ ఉండగా పాపపై అక్కడి బాలలు పైశాచికానికి దిగారు.

# ఉత్తరకాశీ విలవిల

### పేకమేడల్లా కుప్పకూలిన భవనాలు.. కొట్టుకుపోయిన జనం!



ఉత్తరాఖండ్‌లో కుండపోత వర్షాలు బీభత్సం సృష్టించాయి. ఉత్తర కాశీలో వరదల కారణంగా ఓ గ్రామం తుడిచిపెట్టుకుపోయింది. వరదల ధాటికి ఇళ్లు, హోటళు కుప్ప కూలిపోయాయి. అనేకమంది గల్లంతయ్యారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. వరద బీభత్సం తీవ్ర విషాదాన్ని నింపింది. అకస్మాత్తుగా ముంచెత్తిన వరదల్లో నలుగురు చనిపోగా.. 60-70 మంది వరకు వరదల్లో చిక్కుకుపోయినట్లు సమాచారం. ఇప్పటి వరకు సహాయక బృందాలు 12 మంది మృతదేహాలను వెలికి తీశాయి. మిగతా వారి కోసం గాలిస్తున్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది.వరదల్లో హర్షిల్‌లోని సైనిక శిబిరం కొట్టుకుపోయిగా.. 10 మందికిపైగా జవాన్లు గల్లంతయ్యారు. అయితే ఎడతెరపి లేకుండా వర్షాలు కురవడంతో సహాయక చర్యలకు అంతరాయం ఏర్పడుతోంది. వరదల్లో గల్లంతైన వారి గురించి ఇంకా పూర్తి స్థాయిలో కచ్చితమైన సమాచారం లేదంటున్నారు అధికారులు. ఒక్కసారిగా విరుచుకుపడ్డ బురదతో కూడిన వరద.. కింద ప్రాంతంలోని ధరాలీ గ్రామం వైపుకు దూసుకొచ్చింది. వరద ధాటికి 3, 4 అంతస్తుల భవనాలు సైతం పేక మేడల్లా కూప్పకూలిపోయాయి. వరద ధాటికి కొట్టుకుపోయాయి. వరద తాకిడికి గ్రామంలో 20-25 హెటళ్లు, హోంస్టేలు కూడా కొట్టుకుపోయాయి.వరదల్లో హర్షిల్‌లోని సైనిక శిబిరం కొట్టుకుపోయిగా.. 10 మందికిపైగా జవాన్లు గల్లంతయ్యారు. అయితే ఎడతెరపి లేకుండా వర్షాలు కురవడంతో సహాయక చర్యలకు అంతరాయం ఏర్పడుతోంది. వరదల్లో గల్లంతైన వారి గురించి ఇంకా పూర్తి స్థాయిలో కచ్చితమైన సమాచారం లేదంటున్నారు అధికారులు. ఒక్కసారిగా విరుచుకుపడ్డ బురదతో కూడిన వరద.. కింద ప్రాంతంలోని ధరాలీ గ్రామం వైపుకు దూసుకొచ్చింది. వరద ధాటికి 3, 4 అంతస్తుల భవనాలు సైతం పేక మేడల్లా కూప్పకూలిపోయాయి. వరద ధాటికి కొట్టుకుపోయాయి. వరద తాకిడికి గ్రామంలో 20-25 హెటళ్లు, హోంస్టేలు కూడా కొట్టుకుపోయాయి.వరదలపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యల్లో ఎలాంటి లోపం లేకుండా చూడాలని సీఎం పుష్కర్‌సింగ్ ధామికి ఫోన్‌లో సూచించారు. సహాయక చర్యల కోసం 150 మంది సైనికులను సంఘటనా స్థలానికి పంపినట్లు ఆర్మీ వెల్లడించింది.ఆకస్మిక వరదలపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం

మిగతా 2లో

ఒక్కసారిగా క్లౌడ్ బరస్ట్. ఒక్కసారే పది సెంటీమీటర్ల వర్షపాతం. ఆకాశానికి చిల్లుపడితే కురిసిన కుండపోత. ఆతర్వాత ఎప్పుడూ కనీ వినీ ఎరుగని విపత్తు.. ఉత్తరాఖండ్‌లోని ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా ఉండే ధరాలీ గ్రామం మెరుపు వరదలకు పూర్తిగా కొట్టుకుపోయింది. సముద్రం మీద పడిందా అన్న స్థాయిలో క్లౌడ్ బరస్ట్ అయింది. దీంతో నీరు, అక్కడున్న మట్టి కలిసి పెద్ద ఎత్తున బురద వరద ధరాలిని కప్పేసింది. అందమైన గ్రామం ఇప్పుడు మట్టి దిబ్బను తలపిస్తోంది. ఉత్తరాఖండ్‌లో కుండపోత వర్షాలు బీభత్సం సృష్టించాయి. ఉత్తర కాశీలో వరదల కారణంగా ఓ గ్రామం తుడిచిపెట్టుకుపోయింది. వరదల ధాటికి ఇళ్లు, హెటళ్లు కుప్ప కూలిపోయాయి. అనేకమంది గల్లంతయ్యారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. వరద బీభత్సం తీవ్ర విషాదాన్ని నింపింది. అకస్మాత్తుగా ముంచెత్తిన వరదల్లో నలుగురు చనిపోగా.. 60-70 మంది వరకు వరదల్లో చిక్కుకుపోయినట్లు సమాచారం. ఇప్పటి వరకు సహాయక బృందాలు 12 మంది మృతదేహాలను వెలికి తీశాయి. మిగతా వారి కోసం గాలిస్తున్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది.



## సిఎం భాష మార్చుకోవాలి

ప్రతిపక్షాలను తిట్టడం మానుకోవాలి చేసిన అభివృద్ధిని చెప్పుకోవాలి ఇప్పటికీ తెలంగాణను దోచుకుంటున్న ఆంధ్ర కాంట్రాక్టర్లు ఇంకా మూడున్నరేళ్లే రేవంత్ సిఎంగాఉండేది అందరమూ కలిసి కృషి చేస్తేనే కాంగ్రెస్‌కు అధికారం కమిషన్లను నియమిస్తూకాలయాపన చేస్తున్న రేవంత్ కాంగ్రెస్ ఎంఎల్‌ఎ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంచలనవ్యాఖ్యలు డికె శివకుమార్‌తో భేటీ వివరణ కోరుతానన్న క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ రవిమన తెలంగాణ/హైదరాబాద్/ప్రత్యేక ప్రతినిధి: మంత్రి పదవి రాలేదని తీవ్ర అసంతృప్తితో ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన భాషను మార్చుకోవాలంటూ తీవ్ర స్థాయి లో మండిపడ్డారు. ప్రతిపక్షాలను తిట్టడం మానుకోవాలని, రాష్ట్ర ప్రభు త్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు చెప్పాలని ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ సూచించారు. 20 మంది సీమాంధ్ర కాంట్రాక్టర్లు తెలంగాణను దోచుకుంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తనకు మంత్రి పదవి ఇచ్చే విషయంలో లోగడ పార్టీ అధిష్ఠానం హామీ ఇచ్చిందని, అయితే ఈ విషయం తన సోదరుడు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి తెలియదని అన్నారు. ఇంకా మూ డున్నర సంవత్సరాలు రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారని, ఆ తర్వాత ఎవరనేది చూద్దాం అని ఆయన వ్యాఖ్యానించారు. అందరమూ కలిసి కృ షి చేసిన ఫలితంగానే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని రాజగోపాల్ రెడ్డి అన్నారు. సోషల్ మీడియా విషయంలో నది దాటేంత వరకూ ఓడ మల్లన్న, దాటిన తర్వాత బోడ మల్లన్న అన్న చందంగా వ్యవహారించడం భావ్యం కాదన్నారు. ఇదిలాఉండగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలపై పిసిసి క్రమశిక్షణా సంఘం ఛైర్మన్, ఎంపి మల్లు రవి స్పందిస్తూ ఈ వ్యాఖ్యలపై వివరణ కోరుతామని చెప్పారు.తనకు మంత్రి పదవి కావాలనుకుంటే లోగడ బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే వచ్చేదని రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ అధికారం కోల్పోయి అసహనంతో ఉందని ఆయన విమర్శించారు. శాసనసభ సమావేశాలకు హాజరుకాని ప్రతిపక్ష నేత, బిఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు తొలుత తన ప్రతిపక్ష హెూదాకు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమిషన్లను నియమిస్తూ కాలాయాపన



## సిఎస్‌కు హక్కుల కమిషన్ నోటీసులు

హైదరాబాద్: పుష్ప2 మూవీ సంధ్య థియేటర్ వివాదంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. పుష్ప పీవ్యూ షో ఘటనపై మానవ హక్కుల కమిషన్ విచారణ చేపట్టింది. విచారణలో కమిషన్ సీరియస్‌గా స్పందించింది. పుష్ప ఘ టనకు సంబంధించి చీఫ్ సెక్రటరీకి (సిఎ స్) షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నట్లు వెల్లిడించింది. పుష్ప ఘటనలో చనిపోయిన బాధితులకు ఐదు లక్షల రూపాయలు పరి హారం చెల్లించాలని

మిగతా 2లో

## గాంధీ కుటుంబం అనుగ్రహం కోసమే..



హైదరాబాద్ : ఢిల్లీలోని జంతర్‌మంతర్ లో కాంగ్రెస్ పార్టీ పెట్టుకున్న సభ గాంధీ కుటుంబాన్ని పొగడటానికే సరిపోయిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రాజకీయంగా ఎదురవుతున్న ఒత్తిడిని తట్టుకునేందుకు గాంధీ కు టుంబం అనుగ్రహం పొందాలన్న లక్ష్యంతో రేవంత్‌రెడ్డి ఢిల్లీ సభ పెట్టుకున్నారనేది స్పష్టం గా అర్థమవుతోందన్నారు. 31 నిమిషాల రేవంత్ రెడ్డి ప్రసంగంలో 50 శాతానికంటే ఎక్కువ సమయం రాహుల్, సోనియా జపం చేయడానికే సరిపోయిందని తెలిపారు. బిసి రిజర్వేషన్లు ఇస్తామని తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చారని, దాన్ని పూర్తిచేసుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ దేనని, అందుకోసం న్యాయపరమైన, చట్టపరమైన అంశాలపై దృష్టి సారించి, చిత్తశుద్ధితో పనిచేయాలి తప్ప అది చేయలేక, బట్టకాల్చి బిజెపి మీద వేస్తానంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. బిసిల సంక్షేమానికి ఐదేళ్లలో లక్షకోట్లు ఇస్తామని చెప్పారని, దీని ప్రకారం ఇప్పటికే కనీసం 40 వేల కోట్లు ఇవ్వాలని, కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. వివిధ కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటుచేయాలి, కానీ ఈ దిశగా ఒక్క అడుగు కూడా ముం దుకు పడలేదని ఆరోపించారు.

రజకులు, గౌడ్లు.. ఇలా ఏ ఒక్క బిసి వర్గాన్ని వదలకుండా అందరినీ నిట్టనిలువు నా మోసం చేశారని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర అవుతోందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టాలి, కానీ ఎన్నికలు నిర్వహిస్తే ప్రజాక్షేత్రంలో వ్యతిరేకత బయటపడుతుందని గ్రహించి రిజర్వేషన్ల పేరుతో డ్రామాలు ఆడుతున్నారు తప్ప మీకు బిసిలకు సాధికారత కల్పించే విషయంలో చిత్తశుద్ధి లేదనేది తెలంగాణ బిసి సమాజానికి అర్థమైందన్నారు. అక్కడ ధర్నా చేస్తే ఎవరూ పట్టించుకోరని ఢిల్లీకి వచ్చి పగటివేషాలు వేస్తున్నారని విమర్శించారు. ముందుగా అశాస్త్రీయమైన సర్వే చేసి, బిసిల సంఖ్యను తగ్గించారన్నారు. ఆ తర్వాత దీనికి 10 శాతం ముస్లింలను చేర్చి బిసిలను మోసం చేస్తున్నారని విమర్శించారు. నాడు బిఆర్ఎస్ చేసిన తప్పులనే నేడు కాంగ్రెస్ కొనసాగిస్తోందని ఎద్దేవా చేశారు. వరుసగా మూడు ఎన్నికల్లో దారుణ ఓటమి, కనీసం వంద సీట్లు కూడా దాటని పరిస్థితి, రోజురోజుకూ ప్రజల్లో కాంగ్రెస్ పట్ల పెరుగుతున్న వ్యతిరేకత, మధ్య అధికారం గురించి కాంగ్రెస్ పగటి కలలు కంటోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు.



## యూరియా ఇవ్వండి

- ఏప్రిల్‌జులై వరకు కేటాయించిన దానికన్నా తక్కువ సరఫరా
- తక్షణమే ఆ లోటును భర్తీచేయండి
- కేంద్ర మంత్రి నడ్డాకు మంత్రి తుమ్మల విజ్ఞప్తి

# ఉత్తరకాశీ విలవిల..



చేశారు. సహాయక చర్యల్లో ఎలాంటి లోపం లేకుండా చూడాలని సీఎం పుష్కర్‌సింగ్ ధామికి ఫోన్‌లో సూచించారు. సహాయక చర్యల కోసం 150 మంది సైనికులను సంఘటనా స్థలానికి పంపినట్లు ఆర్మీ వెల్లడించింది. ఉత్తరకాశీలోని హర్సిల్ ప్రాంతంలోని ఖీర్‌గఢ్‌లో నీటి మట్టం అంతకంతకూ పెరుగుతోంది. వరదల వల్ల ఇప్పటికే చాలా మంది ప్రజలు దిగ్బంధంలో ఉన్నారు. పరిస్థితి భయానకంగా ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ అధికారులు సూచించారు. ఉత్తరకాశీలోని హర్సిల్ ప్రాంతంలోని ఖీర్‌గఢ్‌లో నీటి మట్టం అంతకంతకూ పెరుగుతోంది. వరదల వల్ల ఇప్పటికే చాలా మంది ప్రజలు దిగ్బంధంలో ఉన్నారు. పరిస్థితి భయానకంగా ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ అధికారులు సూచించారు. మరోవైపు ఉత్తరకాశికి 20 కి.మీ ముందు నలు పానిలో పెద్ద కొండచరియలు విరిగిపడ్డాయి. దీని కారణంగా పర్వతం నుంచి భారీ శిథిలాలు రోడ్డుపై పడి రాకపోకలు బంద్ అయ్యాయి. భట్వారీలో దాదాపు 150 మీటర్ల రోడ్డు కొట్టుకుపోయిందని, దీని కారణంగా రోడ్డు పూర్తిగా మూసుకుపోయింది. దీంతో అనేక బృందాలు మార్గమధ్యలో చిక్కుకున్నాయి. రక్షణ కోసం ధరాలికి వస్తున్న %ఝుదీూ% జవాన్లు మనేరి సమీపంలో చిక్కుకున్నారు. మరోవైపు ఉత్తరకాశికి 20 కి.మీ ముందు నలు పానిలో పెద్ద కొండచరియలు విరిగిపడ్డాయి. దీని కారణంగా పర్వతం నుంచి భారీ శిథిలాలు రోడ్డుపై పడి రాకపోకలు బంద్ అయ్యాయి. భట్వారీలో దాదాపు 150 మీటర్ల రోడ్డు కొట్టుకుపోయిందని, దీని కారణంగా రోడ్డు పూర్తిగా మూసుకుపోయింది. దీంతో అనేక బృందాలు మార్గమధ్యలో చిక్కుకున్నాయి. రక్షణ కోసం ధరాలికి వస్తున్న %ఝుదీూ% జవాన్లు మనేరి సమీపంలో చిక్కుకున్నారు.

. భట్వారీలో దాదాపు 150 మీటర్ల రోడ్డు కొట్టుకుపోయిందని, దీని కారణంగా రోడ్డు పూర్తిగా మూసుకుపోయింది. దీంతో అనేక బృందాలు మార్గమధ్యలో చిక్కుకున్నాయి. రక్షణ కోసం ధరాలికి వస్తున్న %ఝుదీూ% జవాన్లు మనేరి సమీపంలో చిక్కుకున్నారు.

. భట్వారీలో దాదాపు 150 మీటర్ల రోడ్డు కొట్టుకుపోయిందని, దీని కారణంగా రోడ్డు పూర్తిగా మూసుకుపోయింది. దీంతో అనేక బృందాలు మార్గమధ్యలో చిక్కుకున్నాయి. రక్షణ కోసం ధరాలికి వస్తున్న %ఝుదీూ% జవాన్లు మనేరి సమీపంలో చిక్కుకున్నారు.

ఆగస్టు 10 వరకు ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలకు అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో స్థానికులు, పర్యాటకులు వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న వారు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. కొండ చరియలు విరిగిపడే ప్రాంతాలకు దూరంగా ఉండాలని కోరారు. ఆగస్టు 10 వరకు ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలకు అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో స్థానికులు, పర్యాటకులు వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న వారు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. కొండ చరియలు విరిగిపడే ప్రాంతాలకు దూరంగా ఉండాలని కోరారు.

**28 మంది కేరళ పర్యాటకులు ఏమయ్యారు..?**

%ఉత్తరాఖండ్ మెరుపు వరదల సమయంలోనే 28 మంది పర్యాటకులు జాడ తెలియకుండా పోవడం కలవరపెడుతోంది. వీరంతా కేరళ వాసులే. అయితే వీరిలో 20 మంది మహారాష్ట్రలో స్థిరపడ్డారు. మరో 8 మంది కేరళలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు. వరదలు ముంచెత్తి సమయంలో వారంతా గంగోత్రికి వెళు న్నట్లు సమాచార ఉందని, అయితే ప్రస్తుతం ఎవరూ కాంటాక్ట్‌లో లేకపోవడం ఆందోళనకు గురిచేస్తోంది. వారు వెళ్లే మార్గంలో కొండ చరియలు విరిగిపడడంతో క్షేమ సమాచారంపై గందరగోళం ఏర్పడింది. అందరూ ఎక్కడైన చిక్కుబడిపోయారా? ఫోన్‌లు స్విచ్ఛాఫ్ అయ్యాయా? అనేది అయోమయంగా ఉంది. వీరంతా ఓ ట్రావెల్ ఏజెన్సీ ద్వారా అక్కడికి వెళ్లారు.

# యూరియా ఇవ్వండి

హైదరాబాద్: రాష్ట్రంలో యూరి యా లోటు తీర్చాలని, క్రూడ్ పామాయిల్ ఆయిల్ పై దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం పార్లమెంటులో ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డితో కలసి కేంద్ర మంత్రులు జెపి నడ్డా, నిర్మాలా సీతారామన్‌లను కలుసుకుని విజ్ఞ ప్తి చేశారు. ఆగస్టు నెల కేటాయింపులు, ఏప్రిల్ నుంచి జూలై వరకు ఏర్పడిన యూరియా లోటు ను ఆగస్టు నెలతో కలిసి సరఫరా చేయాలని కేంద్ర మంత్రి నడ్డాను కోరారు. అదేవిధంగా క్రూడ్ పా మాయిల్‌పై దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు మంత్రి తుమ్మల సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం 10.9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు మాత్రమే అందుబాటులో ఉ న్నాయని, యూరియా సరఫరాలో ఆలస్యం అయి తే రైతాంగం ఇబ్బందులు పడే అవకాశం ఉందని మంత్రి తుమ్మల ఆందోళన వ్యక్తం చేశారు. కేం ద్రం ఆగస్టు నెలకు రాష్ట్రానికి 1.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించిన కోటాను తక్షణమే విడుదల చేయాలన్నారు. ఏప్రిల్ నుంచి జులై వరకు రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో ఏర్పడిన కొరత 2.10 లక్షల మెట్రిక్ టన్నులను కలుపుకుని ఆగస్టులో విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను కలుసుకున్న సందర్భంగా మంత్రి తుమ్మల క్రూడ్ పామాయిల్ దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం క్రూడ్ పామాయిల్ దిగుమతి సుంకాన్ని 27.5 శాతం నుంచి 16.5 శాతానికి తగ్గించడం వల్ల ఆయిల్ పామ్ గెలల ధర తగ్గడంతో పాటు కేంద్రం నిర్ణయం ఆయాల్ పామ్ సాగు ప్రోత్సాహకానికి గుదిబండగా మారిందని విచారం వ్యక్తం చేశారు. ఇంతకు ముందే దిగుమతి సుంకాన్ని 27.5 శాతం నుంచి 44 శాతానికి పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించిన విషయాన్ని మంత్రి తుమ్మల ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రస్తుతం సాగు సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రాష్ట్రాలు రైతాంగానికి ప్రోత్సాహకాలు కల్పిస్తున్నాయని, ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం దిగుమతిసుంకం పెంపుదల అంశాన్ని మరోసారి సమీక్షించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకంలో దేశంలోనే తెలంగాణ ఆయిల్ ప్లాంటేషన్ లో తొలిస్థానంలో ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ దిగుమతి సుంకం తగ్గింపు నిర్ణయం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు విస్తరణ కోసం చేస్తున్న కార్యక్రమాలకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు వివరించారు.

# వెలుగులోకి 'సృష్టి' రహస్యాలు

యూనివర్సల్ సృష్టి కేసు విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఐవిఎఫ్ కోసం వచ్చిన పిల్లలు లేని దంపతులను సరోగసి పేరుతో మావన అక్రమ రవాణాకు పాల్పడడంతో గోపాలపురం పోలీసులు సృష్టి యజమానురాలు డాక్టర్ నమ్రతపై కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తు చేసిన పోలీసులు ఇప్పటి వరకు తొమ్మిది మంది ఏజెంట్లతో పాటు 26మందిని అరెస్టు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా డాక్టర్ నమ్రత, సంతోషి, కల్యాణిని కస్టడీలోకి తీసుకుని విచారించిన పోలీసులు పలు విషయాలు తెలుసుకున్నారు. నమ్రత నుంచి మరిన్ని విషయాలు తెలుసుకునేందుకు కస్టడీకి మరోసారి ఇవ్వాలని గోపాలపురం పోలీసులు సికింద్రాబాద్ కోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. సరోగసి పేరుతో పేరుతో పేద దంపతులకు డబ్బులు ఇచ్చి పిల్లలను కొనుగోలు చేసి పిల్లలు లేని దంపతులకు రూ.30 నుంచి 50లక్షలకు విక్రయించిన నమ్రత, ఇప్పటి వరకు 70 నుంచి 80మందిని విక్రయించినట్లు పోలీసుల విచారణలో వెలుగులోకి వచ్చింది. పిల్లలను విక్రయించి దాదాపుగా రూ.24కోట్ల వరకు కొల్లగొట్టినట్లు తెలిసింది. వారి వివారాల కోసం ఆరా తీయగా ఎలాంటి రికార్డులు లేవని, దంపతుల అడ్రస్‌లు లేవని చెప్పినట్లు తెలిసింది. వివిధ ప్రాంతాల నుంచి డబ్బులకు పిల్లలను కొనుగోలు చేసి విక్రయించినట్లు పోలీసుల విచారణలో ఒప్పుకున్నట్లు తెలిసింది. నమ్రత వద్దకు వచ్చిన వారి వివరాలు తెలుసుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ముందస్తు ప్లాన్‌లో భాగంగానే నమ్రత వీరికి సంబంధించిన రికార్డులు మెయిన్‌టేయిన్ చేయనట్లు పోలీసులు




అనుమానిస్తున్నారు. తన వ్యాపారం కోసం ఎపిలోని విజయవాడ, విశాఖపట్టణం, రాజమండ్రి, ఒడిషా రాష్ట్రంలోని భువనేశ్వర్, హైదరాబాద్‌లో మహిళా ఏజెంట్లను నియమించుకుని దందా చేసినట్లు తెలిసింది. గతంలో తొమ్మిది మందిని అరెస్టు చేసిన పోలీసులు బుధవారం ఆరుగురు ఏజెంట్లను అరెస్టు చేశారు. నగరానికి చెందిన ఓ జంట వద్ద కూడా నమ్రత పిల్లల కోసం రూ.24లక్షలు వసూలు చేసినట్లు తెలిసింది. ఈ బాధితులు గోపాలపురం పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. కస్టడీ పూర్తి కావడంతో కల్యాణి, సంతోషిని గాంధీ ఆస్పత్రిలో వైద్యపరీక్షలు చేయించి సికింద్రాబాద్ కోర్టులో హాజరుపర్చారు. కోర్టు ఆదేశాల మేరకు వారిని చంచల్‌గూడ జైలుకు పోలీసులు తరలించారు. సృష్టి కేసులో ఏ16గా ఉన్న డాక్టర్ విద్యుల్లతకు సికింద్రాబాద్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి విదేశాలకు పారిపోయేందుకు యత్నిస్తుండగా గోపాలపురం పోలీసులు అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించారు.

సికింద్రాబాద్‌కు చెందిన ఓ సీనియర్ వైద్యురాలి లెటర్ హెడ్‌ను ఉపయోగించుకుని డాక్టర్ నమ్రత మందులు, ఇంజక్షన్లు రాసినట్లు బయటికి వచ్చింది. ప్రముఖ ఆస్పత్రి, రిసెర్చ్ సెంటర్‌లో పనిచేస్తున్న వైద్యురాలి లెటర్ హెడ్‌ను ఉపయోగించిన విషయం సదరు వైద్యురాలికి తెలియడంతో ఒక్కసారిగా షాక్‌కు గురైనట్లు తెలిసింది. వెంటనే గోపాలపురం పోలీసులకు నమ్రతపై ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. గతంలోనే ఆస్పత్రికి సీజ్ చేయడంతోపాటు డాక్టర్ నమ్రత సభ్యత్వాన్ని ఎంసిఐ రద్దు చేయడంతో తన పేరుతో చికిత్స చేయకుండా అయింది. దీంతో ప్రముఖ వైద్యురాలికి తెలియకుండానే ఆమె లెటర్ హెడ్ ఉపయోగించుకునట్లు తెలిసింది. సృష్టి పేరుతో అక్రమాలకు పాల్పడిన నమ్రత కోట్లాది రూపాయలు సంపాదించినట్లు పోలీసులు తెలుసుకున్నారు. డబ్బులపై దృష్టి పెట్టిన పోలీసులు ఆస్తులు, బ్యాంక్ డిపాజిట్‌లపై ఆరా తీస్తున్నారు. ఆమె పేరు, సృష్టి పేరుతో ఏ బ్యాంక్‌లో ఖాతాలు ఉన్నాయో ఆరా తీస్తున్నారు. కొన్ని బ్యాంక్ ఖాతాలను గుర్తించిన పోలీసులు వాటిని ఫ్రీజ్ చేశారు. పోలీసుల గుర్తించిన బ్యాంక్ ఖాతాల్లో కోట్లాది రూపాయలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. తన బ్యాంక్ ఖాతా నుంచి నమ్రత సంతోషి బ్యాంక్ ఖాతా, ఇతరుల బ్యాంక్ ఖాతాలకు డబ్బులు బదిలీ చేసినట్లు పోలీసులు గుర్తించారు.

# భారత్‌పై ట్రంప్ మరో పిడుగు

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నంత పనీ చేశారు. రష్యానుంచి చమురుకొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై 24 గంటల్లో అదనంగా మరిన్ని సుంకాలు విధిస్తానని చెప్పిన ఆయ న అదనంగా మరో 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. భారత్‌పై అమెరికా ఇప్పటికే 25 శాతం ప్రతీకార సుంకాలు విధించిన విష యం తెలిసిందే. తాజాగా విధించిన సుంకాలతో కలిపి భారత్‌నుంచి దిగుమతి చేసుకునే వస్తువుల పై అమెరికా విధించే సుంకాలు 50 శాతానికి చేరుకున్నాయి. ఈ మేరకు బుధవారం ఎగ్జిక్యూటివ్ ఆ ర్డర్‌పై ట్రంప్ సంతకాలు చేశారు. రష్యానుంచి ప్ర త్యక్షంగా, పరోక్షంగా చమురు కొనుగోలు చేస్తునందుకే ఈ టారిఫ్ విధిస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఆ ర్డర్‌లో ట్రంప్ స్పష్టంగా పేర్కొన్నారు. ప్రతీకార సుంకాల్లో భాగంగాఇప్పటికే విధించిన 25 శా తం సుంకాలు ఈ నెల 7నుంచి అమలులోకి రా నుండగా, తాజాగా విధించిన 25శాతం సుంకా లు ఆగస్టు 27నుంచి వర్తింపజేయనున్నట్లు ట్రంప్ తన ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఒకవేళ ఈసుంకాలకు ప్రతీకారంగా భారత్ ఏదైనా సుం కాలు విధించాలని ప్రయత్నిస్తే ఈ టారిఫ్‌లను అ ధ్యక్షుడు



సవరించవచ్చుని వైట్‌హౌస్ ఒక ప్రకటన లో స్పష్టం చేసింది. దీంతో చైనా తర్వాత ఆసియా లో అత్యధిక సుంకాలు ఎదుర్కొంటున్న దేశంగా భారత్ నిలిచింది. ప్రస్తుతం చైనా దిగుమతులపై అమెరికా 51 శాతం సుంకాలు విధిస్తోంది. మలేసియాపై 25 శాతం, శ్రీలంకపై 30 శాతం, వియత్నాంపై !9, ఇండోనేసియాపై 19 శాతం చొప్పున ట్రంప్ సుంకాలు విధించారు. వాణిజ్య ఒప్పందంలో భాగంగా జపాన్‌పై 15 శాతం టారిఫ్ విధించారు. తాజా పరిణామంపై ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ స్పందించింది. నరేంద్ర మోడీ మిత్రుడు ట్రంప్ భారత్‌పై మొత్తగా 50 శాతం సుంకాలు విధించారు. ట్రంప్ నిరంతరం తమ దేశంపై చర్యలు తీసుకొంటున్నా ప్రధాని మోడీ మాత్రం కనీసం ఆయన పేరును సైతం ప్రస్తావించడం లేదని మండిపడింది. ఇప్పటికైనా ప్రధాని ధైర్యం ప్రదర్శించాలని, ట్రంప్ చర్యలకు తగిన సమాధానం ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ 'ఎక్స్'లో పోస్టు చేసింది.

## సిఎం భాష మార్చుకోవాలి

చేస్తున్నారని ఆయన తెలిపారు. తుమ్మిడిహెట్టి వద్ద ఉన్న ప్రాజెక్టును మేడిగడ్డ వరకు తీసుకుని వచ్చి లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని ఆయన బిఆర్ఎస్‌ను విమర్శించారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ అనే పార్టీ ఉండదని అన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని దివాళా తీయించిందని ఆయన కెసిఆర్‌ను విమర్శించారు. రాష్ట్ర సంపద లూటీ చేస్తుంటే కాంట్రాక్టర్ల విషయంలోగానీ భూముల విషయంలోగానీ ఇసుక మాఫియా విషయంలోగానీ ఏ విషయంలోనైనా తెలంగాణకు అన్యాయం చేసే పనులు ఎవరు చేసినా తాను బహిరంగంగా మాట్లాడుతానని రాజగోపాల్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తాను సలహాలు మాత్రమే ఇస్తున్నానని విమర్శించడం లేదని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పేదల పార్టీ అని ఐదేళ్లూ అధికారంలో ఉంటుందని ఆయన చెప్పారు. ఇదిలాఉండగా సోషల్ మీడియా ప్రతినిధులు బుధవారం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోషల్ మీడియా తూర్పారపడుతూ విమర్శించిన సంగతి తెలిసిందే. దీనిపై రాజగోపాల్ రెడ్డి స్పందిస్తూ సోషల్ మీడియాను అగౌరపరచడం భావ్యం కాదన్నారు. రాజగోపాల్ రెడ్డి తమకు మద్దతునిచ్చినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కర్నాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌తో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమావేశమై మంతనాలు జరిపారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన శివకుమార్‌తో బుధవారం మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో రాజగోపాల్ రెడ్డి సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిపై వరుసగా విమర్శలు చేస్తున్న రాజగోపాల్ రెడ్డి డికె శివకుమార్‌తో సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే వారివురి చర్చల అంశాలేవీ బయటకు రాలేదు.

## సిఎస్‌కు హక్కుల కమిషన్ నోటీసులు

ఆదేశించింది. 'ప్రీమియర్ షోకి పోలీసుల అనుమతి లేదని రిపోర్టులో వెల్లడించారు. అనుమతి లేకుంటే నటుడు, అభిమా నులు ఎందుకొచ్చారో తెలియదు. ముందే చర్యలు తీసుకుని ఉంటే తొక్కిసలాట జరిగేది కాదు. పూర్తిస్థాయి దర్యాప్తు చేసి 6 వారాల్లోపు మరో నివేదిక అందజేయాలి' అని సిఎస్‌ను ఆదేశించింది. నిష్పక్షపాతంగా దర్యాప్తు పూర్తి చేయాలని సిపికి సూచించింది.

గత ఏడాది డిసెంబర్ 4న రాత్రి పుష్ప-2 మూవీ ప్రీమియర్ షోను ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని సంధ్యా థియేటర్‌లో ప్రదర్శించారు. అయితే అదే సమయంలో థియేటర్ వద్దకు హీరో అల్లు అర్జున్ రావడంతో ఆయనను చూడటానికి భారీగా అభిమానులు చేరారు. దీంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో సినిమా చూడటానికి వచ్చిన రేవతి అనే మహిళ మృతి చెందగా, ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనపై రేవతి కుటుంబానికి పుష్ప మూవీ టీమ్ పరిహారం అందజేసింది. గతంలో ఈ ఘటనకు సంబంధించి అల్లు అర్జున్ అరెస్ట్ అయిన సంగతి విదితమే. అయితే తీవ్రంగా గాయపడిన రేవతి కుమారుడు శ్రీతేజ్ దాదాపు ఆరు నెలల పాటు చికిత్స పొంది హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయ్యాడు. కాగా, శ్రీతేజ్ ఇప్పుడిప్పుడే గాయాల నుంచి కోలుకుంటున్నట్లు సమాచారం. ఈ ఘటన తర్వాత తెలంగాణ ప్రభుత్వం, సినిమా ఇండస్ట్రీ మధ్య అనేక అంశాలపై తీవ్రమైన చర్చలు జరగ్గా ప్రభు త్వం పలు కఠిన నిర్ణయాలు తీసుకున్న సంగతి విదితమే. అయితే సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో ప్రభుత్వ తీరుపై మాత్రం జాతీయ మానవ హక్కుల కమిషన్ తీవ్ర అసహనం వ్యక్తం చేసింది.


## ఎయిర్ పోర్టులకు 'ఉగ్ర' ముప్పు



దేశవ్యాప్తంగా అన్ని విమానాశ్రయాల భద్రతకు ఉగ్రవాదుల నుంచి ముప్పు పొంచి ఉందని నిఘా వర్గాలు హెచ్చరిం చాయి. ఉగ్రవాద, సంఘ వ్యతిరేక శక్తులు దాడులకు పాల్పడే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించాయి. ఈ నేప థ్యంలో, అన్ని ఎయిర్ పోర్టుల్లో హైఅలర్ట్ ప్రకటిం చారు. ఈ ఏడాది సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 మధ్య విమానాశ్రయాలపై దాడులు జరిగే అవకాశం ఉంద ని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఈ క్రమంలో, కేంద్ర పౌర విమానయాన భద్రతా బ్యూరో అన్ని ఎయిర్ పోర్టులకు అడ్వైజరీ జారీ చేసింది. ఎయిర్ పోర్టుల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని ఆదేశించింది. రన్ వేలు, హెలీప్యాడ్స్, ఫ్లయింగ్ స్కూల్స్, ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లలో భద్రత పెంచా లని సూచిం చింది.

ఈ క్రమంలో, విమానాశ్రయాల వద్ద భద్రతా సిబ్బంది అలర్ట్ అయింది. టెర్మినల్స్, పార్కింగ్ ఏరియా, పెరిమీటర్ జోన్ తదితర సున్నితమైన ప్రాంతాల్లో పెట్రో లింగ్‌ను పెంచారు. స్థానిక పోలీసుల సహకారంతో ఎయిర్ పోర్టులకు వెళ్లే మార్గాల్లో తనిఖీలు చేపట్టేందుకు అధికారులు సిద్ధమయ్యారు. విమానా శ్రయ సిబ్బంది, కాంట్రాక్టర్లు, విజిటర్స్ ను కూడా తనిఖీలు చేయాలని నిర్ణయిం చారు. ఇదే సమయంలో ప్రయాణి కులకు కూడా అధికారులు పలు సూచనలు చేశారు. అనుమానాస్పదంగా ఎవరైనా వ్యక్తులు కానీ, వస్తువులు కానీ కనిపిస్తే వెంటనే సిబ్బంది దృష్టికి తీసుకువెళ్లాలని ప్రయాణికులకు సూచించారు. %కేంద్ర ఇంటెలిజెన్స్ హెచ్చరికల నేపథ్యంలో శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. తనిఖీలు ముమ్మరం చేశారు. రాను న్న కాలంలో సంఘ వ్యతిరేక శక్తులతో పాటు ఉగ్రమూకల దాడుల కొనసాగే ఆస్కారం ఉందంటూ కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికల నేపథ్యంలో శంషాబాద్ ఎయిర్‌పోర్టులో సెక్యూరిటీని పటిష్టం చేశారు. ఎయిర్‌పోర్టులో అణవణువు భద్రతాదళాల కనుసన్నల్లో ఉండే విధంగా ప్రణాళికా యుతమైన చర్యలకు అధికారులు శ్రీకారం చుట్టారు. సందర్శకుల తాకిడిని సైతం కట్టడి చేయనున్నారు.

## స్టేజీపై మాజీ హోంమంత్రికే అవమానమా : హరీష్ రావు



మాజీ హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటూ మహిళా సభ్యురాలి పట్ల ఇంత కర్కశంగా, అవమానకరంగా వ్యవహరించడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ కార్యక్రమంలో స్టేజి పైన ఉన్న మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రోటోకాల్ పాటించడం లేదని మంత్రి శ్రీధర్ బాబుపై సీరియస్ అయ్యారని, అదే సమయంలో కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు ఆమెకు వ్యతిరేకంగా నినాదాలు చేశారన్నారు. రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వాన్ని నిలదీయడమే సబిత చేసిన తప్పా అని హరీష్ రావు ప్రశ్నించారు. మంత్రి సమక్షంలోనే కాంగ్రెస్ నాయకులువీధి రౌడీలుగా బెదిరింపులకు పాల్పడుతుంటే అడ్డుకోవాల్సిన పోలీసులు వారితో కలిసి మహిళా ఎమ్మెల్యేపై దౌర్జన్యాలకు పాల్పడడం దుర్మార్గమన్నారు. సబితపై అనుచితంగా, అమర్యాదగా ప్రవర్తించిన పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హోంమంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని ఈ సందర్భంగా హరీష్ రావు డిమాండ్ చేశారు. అలాగే కాంగ్రెస్ తాటాకు చప్పుళ్లకు, రౌడీ మూకల దాడులకు బీఆర్ఎస్ ఎప్పుడు భయపడదని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిత్యం నిలదీస్తూనే ఉంటామని, ప్రజాక్షేత్రంలో మీ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని ఈ సందర్భంగా హరీష్ రావు తన ట్వీట్ లో స్పష్టం చేశారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక



## రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న రెండో వ్యక్తి మృతి....




యడ్లపాడు 16వ నెంబర్ జాతీయ రహదారి తిమ్మాపురం గ్రామం వద్ద బైపాస్ రోడ్ లోని ఫ్లై ఓవర్ వద్ద ఈనెల 27వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడి గుంటూరు వైద్యశాలలో చికిత్స పొందుతూ 27వ తేదీన దొప్పలపూడి హనుమత్ కృష్ణశాస్త్రి అనే వ్యక్తి చనిపోగా, 29వ తేదీన బిరుదు చందు అనే వ్యక్తి చనిపోయినట్లు ఎస్ ఐ టి శివరామకృష్ణ తెలిపారు. గుంటూరు ప్రభుత్వ వైద్యశాల నందు శవపంచినామా నిర్వహించి మృతదేహాన్ని వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు ఎస్ ఐ టి శివరామకృష్ణ తెలిపారు. మూడో వ్యక్తి దిలీప్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని అన్నారు. కేసు దర్యాప్తు జరుగుతుందని తదుపరి విచారణ కూడా కొనసాగిస్తామని ఎస్ ఐ టి శివరామకృష్ణ తెలిపారు.

## కార్డెన్ సెర్చ్ లో కత్తులు, గొడ్డళ్లు స్వాధీనం..



నకరికల్లు ( లక్ష్యం న్యూస్)నకరికల్లు మండలంలోని సమస్యాత్మక గ్రామమైన కుంకలకుంటలో బుధవారం తెల్లవారుజామున డీఎస్పీ హనుమంతరావు ఆధ్వర్యంలో వందమంది పోలీసులతో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. గొడ్డళ్లు, కత్తులు, ఎటువంటి పత్రాలు, ఆధారాలు లేని ద్విచక్ర వాహనాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.
గత ఏడాది వినాయక చవితి సందర్భంగా చోటుచేసుకున్న అవాంఛనీయ సంఘటనలు దృష్టిలో పెట్టుకొని ఎస్పీ ఆదేశాలతో తనిఖీలు నిర్వహించామని డి.ఎస్.పి తెలిపారు

## ఐదవ వార్డు శారద నగర్ కాలనీలో సుమారు 40 లక్షలవ్యయంతో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన కార్పొరేటర్ :: మొల్లి హేమలత



మధురవాడ, లక్ష్యం ప్రతినిధి : జీవీఎంసీ 5 వ వార్డ్ పరిధి లో గల శారదనగర్ కాలనీ లో సుమారు 40 లక్షల నిధులతో రోడ్లు,కాలువలు మెట్లు మార్గాలకు కార్పొరేటర్ మొల్లి హేమలత ఈరోజు భూమిపూజ చేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత మాట్లాడుతూ కొండవాలు ప్రాంతాలు అభివృద్ధికై ప్రత్యేక కార్యచరణ చేపట్టామని ముఖ్యంగా శారదా నగర్, సాయిరాం కాలనీ, శివశక్తి నగర్,అయ్యప్ప నగర్ సర్వే నెంబర్ 27 గల కొండవాలు ప్రాంతాలలో రోడ్లు,కాలువలు,మెట్లు మార్గాలు మరియు వీధిలైట్ల పనులు శరవేగంగా చేపడుతున్నామని, ఇప్పటికే కొండవాలు ప్రాంతాలైన శారదానగర్, సాయిరాంకాలనీ, అయ్యప్ప నగర్ తదితర ప్రాంతాల్లో త్రాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరిగిందని,కొన్ని ప్రాంతాలలో పైప్ లైన్ పనులు పూర్తి చేశామని, ఇంకా మిగిలి ఉన్న ప్రాంతాల్లో త్రాగునీటి పైప్ లైన్ పనులు జరుగుతున్నాయని, తొందరలోనే వార్డులో తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని ఆమె అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్థానిక భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు సహకారంతో వార్డులో అభివృద్ధి పనులు వేగంగా చేపట్టడం జరుగుతుందని దసలవారీగా వార్డులో అన్ని అభివృద్ధి పనులు సకాలంలోనే పూర్తి చేస్తామని ఆమె తెలియజేశారు. అనంతరం కాలనీవాసులు మహిళలు కార్పొరేటర్ మొల్లి హేమలతను సాలువతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, టిడిపి జనసేన వార్డు అధ్యక్షులు నాగోతి వెంకట సత్యనారాయణ, దేవర శివ, మన్యాల సోంబాబు, కొండపు రాజు, నల్లాన ఆనందరావు, ముచ్చి రామనాయుడు,సూరిబాబు, రమణ,రాజు,సన్నీ ,రాజు,శివ,నారాయణ,సూరి,సునీల్, సంతోష్,ఆది,ఈశ్వరావు టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు

క్రోసూరు లక్ష్యం న్యూస్ మండలంలోని నాగవరంక్, హసనాబాద్ గ్రామాల్లో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు క్రోసూరు పి.మస్తానమ్మ పాల్గొని రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న వివిధ పథకాల వివరాలను తెలియజేయడం జరిగింది.కౌలు రైతులు తప్పకుండా కార్డులు రైతు సేవా కేంద్ర సిబ్బందిని గాని, గ్రామ రెవెన్యూ అధికారిని గాని సంప్రదించి పొందవలెను. కార్యక్రమంలో పాటిబండ్ల హసన్ సుభాని అను కౌలు రైతునకు సాగుదారు హక్కు పత్రము కార్డును అందజేయడం జరిగింది.అన్నదాత సుఖీభవ మరియు పి.ఎం. కిసాన్ నకు సంబంధించి రైతులు రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి సందేహాలు నివృత్తి చేసుకోవలెను. రైతులు పంటలు వేసిన వెంటనే రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేయించుకోవలెను.
పంటల భీమా పథకం నకు సంబంధించి ప్రత్తి, కంది మరియు మిరప పంటలకు జులై 31వ తేదీ వరకు మరియు వరి పంటకు ఆగస్టు 15 వ తేదీ వరకు గడువుగా ఉన్నందున రైతులు ఈ గడువులోగా ప్రీమియంను CSC%కేంద్రాల ద్వారా చెల్లించవలేను. రైతులకు 100 శాతం సబ్సిడీపై కంది రకం LRG%- 52, మినుము రకం TBG, VBN%-8, సబ్సిడీపై వరి రకం BPT%-5204 లను అందజేయడం జరిగింది. అనంతరం గ్రామంలో సాగులో ఉన్న ప్రత్తి పంటను రైతులతో కలిసి పరిశీలించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది.



సూచనలు :- ప్రస్తుతం పత్తి పంటలో రసం పీల్చు పురుగులు అయిన పచ్చ దోమ మరియు తామర పురుగులు ఉన్నట్లు గుర్తించడం జరిగింది. ఇవి బెట్ట వాతావరణ పరిస్థితుల్లో అధికంగా పంటను ఆశించి లేత ఆకులు మరియు కాండాల నుంచి రసాన్ని పీల్చడం వల్ల మొక్కలు గిడస బారి సరియైన ఎదుగుదల లేకుండా కనిపిస్తాయి.
వీటి నివారణకు......
లీటర్ నీటికి ఇమిడా క్లోప్రిడ్ 0.4 మి.లీ. (లేదా) ఎసిటామిప్రిడ్ 0.2 గ్రాములు (లేదా) థియామోథోక్సమ్ 0.2 గ్రాములు (లేదా) ఎసిఫేట్ 1.5 గ్రాములు (లేదా) మోనో క్రోటోపాస్ 1.6 మి .లీ. (లేదా) ఫిప్రోనిల్ 2 మి.లీ. (లేదా) డయాఫెన్ తయురాన్ 1.25 గ్రాములు (లేదా) ఫ్లోనికామిడ్ 0.3 గ్రాములు చొప్పున
పై తెలిపిన మందులలో ఏదో ఒక మందును పిచికారి చేయవలెను.
కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, గ్రామ

# అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల ఆక్రమణల క్రమబద్ధీకరణను వేగవంతం చేయండి

### పి జి ఆర్ ఎస్ లో అర్జీలు పునరావృతం కాకుండా సంతృప్త స్థాయి పెరిగేందుకు కృషి చేయాలన్న జిల్లా కలెక్టర్

విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న వారు క్రమబద్ధీకరణ చేసుకోవడానికి ముందుకు వచ్చే విధంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టరు హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరు కార్యాలయం నుండి రెవెన్యూ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ జీవో ఎంఎస్ నెంబర్ 30, 45, 27(యు.ఎల్. సి) లకు లోబడి నిరభ్యంతకర భూముల్లో 2019, 10వ తేదీ కంటే ముందు భూమిని ఆక్రమించుకుని ఆర్సీసీ స్లాబ్ లేదా రేకులతో ఇల్లు నిర్మించుకుని నివాసం ఉండేవారు మీసేవ, గ్రామ, వార్డు సచివాలయం ద్వారా ఈ ఏడాది డిసెంబరు 31లోగా రెగ్యులరైజ్ చేసుకోవడానికి ఆధారాలతో దరఖాస్తు చేసుకొనే విధంగా అవగాహన కల్పించాలని, ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులకు కన్వియన్స్ డీడ్ లను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. గుడిసెలు, తాటాకు పూరిళ్లకు ఇది వర్తిసుందని. క్రమబద్ధీకరణ పట్టాలను మహిళల పేరిట మాత్రమే జారీ చేస్తామని. కన్వేయన్స్ డీడ్ అందజేసిన రెండేళ్ల తర్వాత యాజమాన్య హక్కులు జారీ చేస్తామని మరియు 150 గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తామని, రిజిస్ట్రేషన్ ఫీజు సైతం





చెల్లించక్కర్లేదని తెలియజేయాలన్నారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉండి 151 నుంచి 300 గజాలలోపు ఆక్రమణలకు బేసిక్ ధరలో 15 శాతం, రిజిస్ట్రేషన్ ఫీజులో 50 శాతం చెల్లించాలని. దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్న వారు పూర్తి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలని వివరించాలన్నారు. ఇదే విభాగంలో దారిద్ర్యరేఖకు ఎగువన ఉన్న వారు 200 శాతం బేసిక్ ధర, పూర్తి రిజిస్ట్రేషన్ ఫీజు కట్టవలసి ఉంటుందని. 450 గజాలకు మించి ఆక్రమణలలో ఉన్నవారు బేసిక్ ధరకు ఐదు రెట్లు, వందశాతం రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి క్రమబద్ధీకరించుకోవాల్సి ఉంటుందని తెలియజేసి పూర్తి అవగాహన కల్పించడం ద్వారా రెగ్యులరైజ్ చేసుకునేందుకు ముందుకు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం(పి జి ఆర్ ఎస్)లలో వచ్చిన అర్జీల పరిష్కారంలో ప్రత్యేకశద్ధవహించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. అర్జీలను పూర్తిగా పరిశీలించి, అర్థంచేసుకొని పరిష్కరించాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. తహశీల్దార్లు ప్రతిరోజు మొదటిపనిగా తమ కార్యాలయానికి వచ్చిన అర్జీలను పరిశిలించాలని, పిర్యాదుదారునితో నేరుగా మాట్లాడాలని, అవసరమైతే క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లి సమస్యను పరిష్కరించాలని తెలిపారు. తహశీల్దారు పంపిన రిపోర్టు ఏ స్థాయిలోను వ్యతిరేకించలేని విధంగా వాస్తవాలతో సమాధానం తెలపాలన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై వచ్చిన పిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చి భూమిని ఖాళీ చేయించాలని తెలిపారు. గ్రామ స్థాయిలో అర్జీల పరిష్కారంలో అలసత్వం వహించిన విఆర్ఓల పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు.
ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, విశాఖపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీలేఖ, భీమిలి రెవెన్యూ డివిజన్ అధికారి సందీప్ మాథుర్, జిల్లా రెవిన్యూ అధికారి బి.హెచ్.భవాని శంకర్, సర్వే శాఖ సహాయ సంచాలకులు సూర్యారావు, మండల రెవెన్యూ అధికారులు, కలెక్టరేట్ సూపరిండెంట్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కొలకలూరు లో మెగా శానిటేషన్ డ్రైవ్ మంత్రి నాదెండ్ల మనోహర్



తెనాలి (లక్ష్యం న్యూస్)వర్షాకాలంలో వ్యాధులు, జ్వరాలు వ్యాపించకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా తెనాలి నియోజకవర్గం కొలకలూరులో మెగా శానిటేషన్ డ్రైవ్ను చేపట్టినట్లు రాష్ట్ర ఆహారం, పౌర సరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఒక రోజు పూర్తిగా పారిశుధ్య నిర్వహణకు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. కొలకలూరులో మెగా శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా బీసీ కాలనీ లో ప్రతివీధి తిరుగుతూ సైడ్ డ్రైన్ లు పరిశీలించి తక్షణమే పారిశుధ్యం మెరుగుకు అధికారులకు ఆదేశాలు జారీచేసారు. స్థానిక ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుంటు అప్పటికి అప్పుడే సమస్య పరిష్కారానికి అధికారులకి ఆదేశాలు జారీ చేశారు.బీసీ కాలనీని రోల్ మోడల్ గా అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. గతంలో ఇక్కడ సిసి రోడ్ల నిర్మాణం పూర్తవగా, డ్రైనేజీ నిర్మాణం పూర్తి కాకపోవడం సమస్యగా ఉందన్నారు. పైలట్ ప్రాజెక్టుగా రూపొందించి పంచాయతీరాజ్ శాఖ సహకారంతో నిధులు సమీకరించి, డ్రైనేజీ నిర్మాణాన్ని మూడు నెలల్లో పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.ప్రణాళికబద్ధంగా అభివృద్ధి పనులు చేపడతామని కొలకలూరు వంటి పెద్ద పంచాయతీలను మోడల్ పంచాయతీలుగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రతి ఇంటి ముందు నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.గ్రామాల్లో చిన్నచిన్న మనస్పర్థలు, సమస్యల కారణంగా కాలవల్లో నీటిపారుదలకు ఆటంకం కలిగించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ పారిశుధ్య కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సంజనాసింహ, తహసిల్దార్ కె వి గోపాలకృష్ణ, ఎంపీడీవో అత్తోట దీప్తి ఎంఈఓ మేకల లక్ష్మీనారాయణ, పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు, సచివాలయ సిబ్బంది శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# డీలర్లు రైతులకు నష్టం కలిగిస్తే ఉద్యమిస్తాం : మేకపోతుల శ్రీనివాసరెడ్డి

మాచర్ల : (లక్ష్యం న్యూస్)మాచర్ల. ఎరువులు పురుగుమందుల అమ్మకాల విషయంలో డీలర్లు అవకతవకలకు పాల్పడి రైతులకు నష్టం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని రైతుల పక్షాన సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని ఆ పార్టీ ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సర్టిఫైడ్ ఎరువులు పురుగు మందులను మాత్రమే అమ్మకాలు జరపాల్సిన డీలర్లు, నిబంధనలను అతిక్రమించి నాసిరకమైన ఎరువులను రైతులకు కట్టబెడుతున్నారని, రైతుల నుండి ఫిర్యాదులందుతున్నట్లు ఆయన తెలిపారు. ఎరువులు పురుగుమందుల దుకాణాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన వ్యవసాయ అధికారులు, లంచాలకు కక్కుర్తి పడి చూసి చూడనట్లు వ్యవహరించడంతో, రైతులకు పంట దిగుబడులు రాక నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదని రైతు సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నామంటూ ప్రగల్బాలు పలికే పాలకులు ఆ దిశలో కనబడటం లేదన్నారు. ఎరువులు పురుగుమందుల అమ్మకాలలో అవకతవకలు జరగకుండా పర్యవేక్షించాల్సిన జిల్లా స్థాయి అధికారులు, పట్టణాలకు తనిఖీలకు



వస్తున్నారనే సమాచారం ముందుగానే డీలర్లకు ఎలా అందుతుందో పట్టణ వ్యవసాయ అధికారులు సమాధానం చెప్పాలన్నారు. సర్టిఫైడ్ పురుగుమందులు, ప్రభుత్వ నిబంధనలకు లోబడి అమ్ముతుంటే జిల్లా స్థాయి అధికారులు తనిఖీలకు రాగానే డీలర్లు షాపులన్నీ మూకుమ్మడిగా మూసివేస్తున్నారంటే అందులో అర్థమేందో చెప్పాలన్నారు. విత్తనాలు, పురుగుమందుల దుకాణాదారులు అసోసియేషన్లుగా ఏర్పడి వచ్చిన లాభాల్లో కొంత నగదును వ్యవసాయ అధికారులకు లంచాల రూపంలో ముట్ట చెప్పే సాంప్రదాయం విరమించుకుంటేనే రైతుల జీవితాలు బాగుపడతాయన్నారు. మాచర్ల పట్టణం మరియు పరిధిలోని పలు మండలాలలో జరుగుతున్న విత్తనాలు, పురుగుమందుల డీలర్ల వ్యవహారంపై పాలకులు దృష్టి సారించాలన్నారు. భూమిని నమ్ముకొని వ్యవసాయం చేసుకునే రైతులలో మూడొంతులు చదువురాని వారే ఉంటారని, వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని దంధాలకు పాల్పడుతున్న డీలర్లపై వ్యవసాయ అధికారులు కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన ఉద్యమించక తప్పదన్నారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
శుక్రవారం 08 ఆగస్టు 2025

# తల్లిదండ్రులను, వృద్ధులను గౌరవంగా చూసుకుందాం...

**అభిప్రాయాలు, సూచనలు పంచుకున్న హెరిటేజ్ ఫౌండేషన్ ప్రతినిధులు, అధికారులు**

**కలెక్టరేట్లో తల్లిదండ్రులు, సీనియన్ సిటిజన్ల పోషణ సంక్షేమ చట్టం-2007పై అవగాహన సదస్సు**

విశాఖపట్టణం, లక్ష్యపతినిధి తల్లిదండ్రులను, వృద్ధులను ప్రేమతో చూసుకుందామని, అన్ని విధాలుగా గౌరవిద్దామని అధికారులు, హెరిటేజ్ ఇండియా ప్రతినిధులు పిలుపునిచ్చారు. నేటి యువతరం తల్లిదండ్రులను, వృద్ధులను గౌరవించి నడుచుకోవాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. వృద్ధుల సంక్షేమం, సంరక్షణ కోసం వచ్చిన చట్టం ఆవశ్యకతను అందరూ తెలుసుకోవాలని పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ మీటింగు హాలులో బుధవారం జరిగిన వన్ డే వర్క్ షాప్ లో హెరిటేజ్ ఫౌండేషన్ ప్రతినిధులు, పోలీసు, రెవెన్యూ, ఇతర శాఖల జిల్లా స్థాయి అధికారులు భాగస్వామ్యమయ్యారు. తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల పోషణ %డ% సంక్షేమ చట్టం - 2007పై సుదీర్ఘంగా చర్చించారు. అమలు విషయంలో అనుసరించాల్సిన విధానాలపై అవగాహన పెంచుకున్నారు.

దస్సులో భాగంగా హెరిటేజ్ ఫౌండేషన్ ప్రతినిధులైన సీనియర్ జర్నలిస్టు చదలవాడ ప్రసాద్, అడ్వకేట్ కొంగారపు గణపతిలు పలు విషయాలపై అధికారులకు అవగాహన కల్పించారు. వృద్ధులకు అన్ని విధాలుగా సహకరించాలని, కొన్ని ప్రత్యేక అవసరాల్లో ప్రాధాన్యత కల్పించాలని సూచించారు. కార్యాలయాలు, ఆసుపత్రులు, పోలీసు స్టేషన్లలో వారికి సులభంగా సేవలందించాలని చెప్పారు. చట్టం అమలు విషయానికి వస్తే ఆర్డీవోలు ట్రిబ్యునల్ అధికారిగా వ్యవహరిస్తారని, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ మెంబర్ కన్వీనర్





గా ఉంటారని చెప్పారు. 60 రోజుల్లో సంబంధిత సమస్య పరిష్కారం కాని సమయంలో ఫిర్యాదుదారు అప్పీలేట్ ట్రిబ్యునల్ అయిన జిల్లా కలెక్టర్ ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. సివిల్ కోర్టుల పరిధిలో ఉన్న ఫిర్యాదుల విషయంలో ట్రిబ్యునల్ అధికారి జోక్యం చేసుకోరాదని స్పష్టం చేశారు. రాయితీపై వైద్య సహాయం అందించాల్సి ఉందని, ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి సేవలను అందించాలని హెరిటేజ్ ఫౌండేషన్ ప్రతినిధులు సూచించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించేలా 150 మందికి సరిపడే విధంగా వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేయాల్సి ఉందని పేర్కొన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకంలో భాగంగా 80 ఏళ్ల వయసు దాటిన వృద్ధులకు ప్రభుత్వం రూ.5 లక్షల వరకు బీమా కల్పిస్తుందని, దీనిపై అవగాహన కల్పించి సహకారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులను, వృద్ధులను సరిగ్గా చూసుకోకపోతే సంబంధిత వారసుల ఆస్తి హక్కు కూడా ఆటోమేటిక్ గా రద్దవుతుందని స్పష్టం చేశారు. గిఫ్ట్ డీడ్ విషయంలో సుప్రీం కోర్టు మార్గదర్శకాలను అనుసరించి ముందుకెళ్లాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

ృద్ధుల కోసం కేజీహెచ్ లో సాయంత్రం పూట ప్రత్యేక ఓపీ

వయో వృద్ధుల సౌకర్యార్థం కేజీహెచ్ లో సాయంత్రం 4.00 నుంచి 6.00 గంటల వరకు ప్రత్యేక ఓపీ నిర్వహిస్తున్నట్లు కేజీహెచ్ ఆర్ఎంవో బంగారయ్య తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే కొంతమంది గుర్తు తెలియని వృద్ధులు, భిక్షాటన చేసుకునే వారు అనారోగ్యంతో వస్తే వారి కోసం ప్రత్యేక సేవా వార్డు ద్వారా సేవలందిస్తున్నట్లు తెలిపారు. వీరికి సేవలను మరింత విస్తృతం చేసేందుకు గాను యంత్రాంగం నుంచి సహకారం కావాలని, ప్రత్యేక సహాయకులను కేటాయించాలని ప్రస్తావించారు.

టైం బ్యాంక్ లో అందరూ స్వచ్ఛందంగా చేరాలి

వయో వృద్ధులకు ఆసరాగా నిలిచేందుకు గాను పైలట్ జిల్లా విశాఖపట్టణంలో అమలు చేస్తున్న టైం బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అందరూ స్వచ్ఛందంగా చేరాలని నిర్వాహకులు కోరారు. తగిన విధంగా తోడ్పాటు అందించాలన్నారు. టైం బ్యాంక్ విధానం దేశంలో 2019లో ప్రారంభమయ్యిందని, చాలా నగరాల్లో అమలవుతుందని ప్రతినిధులు తెలిపారు. విశాఖపట్టణంలో 12 పిన్ కోడ్ లాగిన్ ఏరియాల్లో అమలవుతుందని వివరించారు. ఇందులో ఆర్థిక లావాదేవీలు ఉండవని, పరస్పర సహకారం మాత్రమే ఉంటుందని స్పష్టం చేశారు. 18 సంవత్సరాలు నిండిన వారంతా చేరొచ్చని వివరాలకు ఫోన్ 9440301311 నెంబర్ను సంప్రదించవచ్చని సూచించారు.

కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధులు, హిజ్రాలు, సినీయర్ సిజిజన్ల సంక్షేమ శాఖ ఏడీ కవిత, భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్, ప్రత్యేక ఉప కలెక్టర్లు సత్తిబాబు, మాధవి, సత్యపద్మ, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నీడ్స్ ఆధర్యంలో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం




నరసరావుపేట (లక్ష్యం న్యూస్)::నరసరావుపేట: ఐసిడిఎస్ ప్రాజెక్టు నరసరావుపేట పరిధి నందు ప్రాజెక్టు కార్యాలయంలో నీడ్స్ ఆధ్వర్యంలో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం గురువారం ఉదయం నిర్వహించటం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దిశ పోలీస్ స్టేషన్ సిఐ సుహాసిని మరియు ఎస్సై పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధినేత అయిన ప్రేమానందం ఆధ్వర్యంలో ఆర్గనైజర్ రవికుమార్ ఇశ్రాయేలు మరియు డిసిపిఓ శౌరీలు, సిడిపిఓ జోజమ్మ, ఏ సి డి పి ఓ మాణిక్యరావు సూపర్వైజర్లు జోష్నా మేరీ గోల్డ్ గౌస్య అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా డిసిపిఓ శౌర్యులు మాట్లాడుతూ అక్రమ రవాణా చిన్నపిల్లలు 18 సంవత్సరాలలోపు పిల్లలపై జరిగే అమానుసత్వం గురించి, అక్రమ రవాణా ద్వారా పిల్లలు ఎటువంటి నరక కోపంలోకి నెట్టబడతారో వారికి మనము ఇవ్వవలసిన ఆదరణ మార్గదర్శకత్వం సంస్కరణ సేవలు మరియు చట్టాలపై అవగాహన కల్పించారు దిశా సిఐ సుహాసిని మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తగా ప్రతి కిషోర్ బాలుడు, బాలికపై జాగ్రత్త వహిస్తూ వారు ఎటువంటి మాయాజాలంలో పడకుండా చిన్నప్పటినుండి మంచి మార్గంలో పెంచే విధానాన్ని కొన్ని యథార్థ సంఘటనల ద్వారా తెలియజేస్తూ అవగాహన కల్పించారు.ఏ సిటీపివో మాణిక్యరావు మాట్లాడుతూ మన పరిధిలో ఏ గ్రామంలో కూడా ఎటువంటి బిడ్డ అక్రమ రవాణాకు గురికాకుండా ప్రతి కుటుంబాన్ని చైతన్య పరచాలని ఆయన కోరారు.

# వైసీపీ పాలన నయవంచనకు మారుపేరుగా నిలిచిందని తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి:: మహమ్మద్ నజీర్

విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి వైసీపీ ప్రభుత్వ పాలనలో నయవంచకంగా మారిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ వ్యాఖ్యానించారు .బుధవారం విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో నజీర్ మాట్లాడుతూ ఆచరణకు సాధ్యం కాని హామీలతో ఐదేళ్లు ప్రజలను మోసం చేశారని విమర్శించారు. నయవంచనకు నిలువెత్తు సాక్ష్యం వైస్సార్ సీపీ పార్టీ అని,పెన్షన్లు పెంచడానికి నాలుగేళ్ళు పట్టిందన్నారు.ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి ఇస్తామని హామీలు ఇచ్చి చివరకు ఒక్కరికే ఇచ్చి మోసగించారన్నారు.పేదవారికి కడుపునిండా అన్నంపెట్టే అన్నా క్యాంటీన్లు మూయించారు అది నయవంచన కాదా అని ప్రశ్నించారు.ఎస్సి,ఎస్టీ బీసీ వర్గాల ప్రజలకు కార్పొరేషన్లు పెట్టి నిధులు విడుదల చేయకుండా మోసం చేశారన్నారు.నాసిరకం మందు విక్రయించి కొన్ని వేల కుటుంబాలు వీధిన పడేలా చేశారని దుయ్యబట్టారు.నాసిరకం మద్యంతో కొన్ని లక్షల మంది కిడ్నీ,లివర్ సంబంధిత వ్యాధులకు గురై మంచాన పడ్డారన్నారు.సుమారు




మూడువేల ఐదువందల కోట్ల రూపాయల ప్రజాధనం మద్యం కుంభకోణంలో జగన్ అండ్ కో దోచుకున్నారని విమర్శించారు. ఒక నిందితుడు ఇచ్చిన సమాచారంతో మద్యం కుంభకోణంలో 11 కోట్ల రూపాయలు హవాలా డబ్బు మంగళవారం బయట పడిందన్నారు.స్థానిక వైసీపీ నాయకులు వాసుపల్లి,కేకే రాజు వంటి వారు మైక్ లు,టివిల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఇష్టానుసారం వ్యాఖ్యలు చేస్తున్నారని త్వరలో వారందరి జాతకాలు బయటపడతాయన్నారు. స్థానిక నాయకులు గతంలో చేసిన పాపాలు తెలుగుదేశం పార్టీ మర్చిపోలేదని,త్వరలోనే తగిన గుణపాఠం చెబుతామని నజీర్ హెచ్చరించారు.అసలు వైసీపీ వాళ్లకు నయవంచన అంటే అర్ధం తెలుసా అని ఘాటుగా ప్రశ్నించారు.వైస్సార్ పార్టీ అనేదే నయవంచన పార్టీ అని,ప్రజలను మోసం చేసి వేల కోట్ల రూపాయలు కొల్ల గొట్టిన పార్టీ వైసీపీ పార్టీ అని విమర్శించారు.ఒక చోటా నాయకుని దగ్గరే పదకొండు కోట్లు దొరికాయంటే మరి మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా,ఎమెల్సీలుగా,ప్రభుత్వ సలహాదారులుగా చెలామణీ అయిన పెద్ద పెద్ద నాయకుల దగ్గర ఎన్ని వేల కోట్లు ఉంటాయో వూహించుకోవాలన్నారు.తెలుగుదేశం పార్టీలో అవినీతి, తప్పులు చేసిన నాయకులు ఉంటే చూపించండని వారిపై ఆరోపణలు నిజమని తేలితే పార్టీ తప్పని సరిగా చర్యలు తీసుకుంటుందన్నారు.నోటికి వచ్చినట్లు తమ నాయకునిపై వ్యాఖ్యానిస్తే చూస్తూ ఊరుకోమని నజీర్ హెచ్చరించారు.

## జీవో నెంబర్ 107,108 లను ఎప్పుడు రద్దుచేస్తారు.

**-మంత్రి లోకేష్ ప్రశ్నించిన డాక్టర్ చింతలపూడి**



దాచేపల్లి, లక్ష్యం ప్రతినిధి). మెడికల్ కళాశాలల్లో వైద్య విధ్యార్థుల ప్రవేశాలకు సంబంధించి 107,108 జీవో లను ఎప్పుడు రద్దు చేస్తారని వైయస్సార్ కాంగ్రెసు పార్టీ వైద్యులు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ మంత్రి లోకేష్ ను ప్రశ్నించారు.ఈ మేరకు పల్నాడు జిల్లా పిడుగురాళ్ల లోని ఆయన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.2023 లో యువగళం పాదయాత్రలో జీవో నెంబర్ 107,108 లను రద్దు చేస్తానని మీరు ఇచ్చిన హామీ గుర్తుందా అని మంత్రి లోకేష్ కు డాక్టర్ అశోక్ కుమార్ గుర్తుచేశారు.మా ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లో 107,108 జీవో లను రద్దు చేస్తామన్నారని,మీ ప్రభుత్వం ఏర్పడి 400 రోజులవుతున్న ఇంతవరకు ఉలుకు పలుకు లేదన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో 17 మెడికల్ కాలేజీ లను మంజూరు చేశారని అందులో ఐదు మెడికల్ కాలేజీలు ప్రారంభించడం జరిగిందని,మెడికల్ సీట్లకు సంబంధించిన ఫీజులను మెడికల్ కాలేజీ అభివృద్ధి కోసం డైరెక్ట్ గా హెల్త్ అండ్ ఫ్యామిలీ అకౌంట్ కి డిపాజిట్ అయ్యేలా ఆనాటి వైసిపి ప్రభుత్వం జీవో జారీ చేసిందన్నారు.ఇప్పుడు మళ్లీ ఎంబిబిఎస్ కౌన్సిలింగ్ ప్రక్రియ జరుగుతుందని ,ఇప్పటికైనా లోకేష్ ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలన్నారు. లేదంటే అలివి కాని హామీ ఇచ్చినందుకు బేషరతుగా జగన్మోహన్ రెడ్డి కి లోకేష్ క్షమాపణ చెప్పాలని డాక్టర్ అశోక్ కుమార్ డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వ పెద్దలకు ఇలాంటివి కన్పించవనీ, వైసిపి నాయకులు, కార్యకర్తలపై ఏవిధంగా అక్రమ కేసులు పెట్టాలనే కుయుక్తులు పన్నటమే వారి పనని డాక్టర్ అశోక్ ఎద్దేవా చేశారు.

## పెందుర్తి పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన ::ఎస్.శాంతారావు

**ఏఎస్ఐ శాంతారావుకి అభినందనలు వెల్లువ**






పెందుర్తి, లక్ష్యం ప్రతినిది:: ఏఎస్ఐగా పదోన్నత పొంది నేడు పెందుర్తి పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించిన ఎస్.శాంతారావును పలువురు అభినందనలు తెలిపారు. సౌత్ సబ్ డివిజన్ పరిధిలో గాజువాక ట్రాఫిక్, గాజువాక లాండ్ అండ్ ఆర్డర్, స్పెషల్ బ్రాంచ్, దువ్వాడ లాండ్ అండ్ ఆర్డర్ విభాగంలో విధులు నిర్వహించి పలువురు వద్ద నుంచి ప్రశంసలు అందుకున్న ఎస్.శాంతారావుకి నేడు ఏఎస్ఐగా పదోన్నతి లభించింది. పెందుర్తి సిఐ సతీష్ కుమార్ శాంతారావుకు అభినందనలు తెలిపారు. ఈనేపథ్యంలో నేడు పెందుర్తి పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు.

## కృష్ణా నది పరివాహక గ్రామాలకు వరద హెచ్చరిక

**-ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు**



దాచేపల్లి, లక్ష్యం ప్రతినిధి.కృష్ణా నది ఎగువన ఇటీవల కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాలతో వరద నీరు

నాగార్జునసాగర్ ప్రాజెక్టు భారీగా చేరుకోవటం తో అధికారులు సాగర్ క్రస్ట్ గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు.బుధవారం నాగార్జునసాగర్ నుండి 3 లక్షల క్యూసెక్కులు దిగువకు విడుదల చేశారు.ఈ నేపథ్యంలో పల్నాడు జిల్లా లోని మాచర్ల, గురజాల, పెదకూరపాడు నియోజకవర్గాల పరిధిలోని కృష్ణా నది పరివాహక గ్రామాల ప్రజలను రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ, రెవిన్యూ శాఖలు అప్రమత్తం చేశారు. వరద ఉధృతి ఎక్కువగా ఉండటం తో తీరప్రాంత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,వరద ముంపు ఉన్న ప్రాంతాలను గుర్తించి రెవిన్యూ, పోలీసు శాఖ క్షేత్ర స్థాయి సిబ్బంది ని ఎలార్ట్ చేశారు.అవసరమైన చోట ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు.ముఖ్యం గా గురజాల నియోజకవర్గం లోని దాచేపల్లి మండలం లోని రామాపురం,తంగెడ, మాచవరం మండలం లోని గోవిందాపురం,వెల్లంపల్లి, పెదకూరపాడు నియోజకవర్గం లోని బెల్లంకొండ మండలం లోని కామేపల్లి, భోదనం గ్రామాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని కలెక్టర్ కార్యాలయం ఆదేశాలు జారీ చేసింది.

# సమాచార శాఖ ఓపెన్ టాప్ వాహనానికి ఆగస్టు 18న బహిరంగ వేలం


విశాఖపట్నం,లక్ష్యం ప్రతినిధి :- సమాచార పౌర సంబంధాల శాఖ విశాఖపట్నం కార్యాలయంలోని ఓపెన్ టాప్ వాహనానికి ఆగస్టు 18వ తేదీ ఉదయం 11.00 గంటలకు కార్యాలయ ప్రాంగణంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వి. మణిరామ్ ఓ ప్రకటనలో తెలిపారు. కాలపరిమితి ముగిసి, నిరుపయోగంగా ఉన్న స్వరాజ్ మజ్దా ఓపెన్ టాప్ ఏపీ 31 టీయు 1495 (2008 మోడల్) వాహనాన్ని యధావిధిగా బహిరంగ వేలం వేసేందుకు నిర్ణయించామని పేర్కొన్నారు. వేలంలో పాల్గొనదలచిన వారు రూ.5,000 ధరావతు సొమ్ము చెల్లించాలని, వేలం దక్కించుకున్న వారు జీఎస్టీతో పాటు మొత్తం నగదు వెంటనే చెల్లించాలని స్పష్టం చేశారు. కార్యాలయ పని వేళల్లో వాహనాన్ని పరిశీలించుకోవచ్చున్నారు. వేలం వేయుటకు, రద్దు పరుచుటకు కార్యాలయ అధికారికి అధికారం ఉందని, వివరాలకు ఫోన్ 9642714155 నంబరును సంప్రదించవచ్చని ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వి. మణిరామ్ సూచించారు..

# నకిలీ విత్తనాలు పురుగుమందులు విక్రయిస్తే చర్యలు తప్పవు



తెనాలి (లక్ష్యం న్యూస్)నకిలీ పురుగు మందులు నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని త్రీటౌన్ సీఐ రమేష్ బాబు తెలిపారు. బుధవారం స్థానిక త్రీ టౌన్ లో విత్తనాలు పురుగు మందులు విక్రయించే వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా త్రీ టైమ్స్ సీఐ రమేష్ బాబు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు పురుగుమందులను విక్రయించాలని అన్నారు. రైతులకు నకిలీ విత్తనాలు పురుగుమందులు విక్రయిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి సుధీర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణే ధ్యేయంగా పల్నాడు జిల్లాలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు: ఎస్పీ శ్రీనివాసరావు



నరసరావుపేట (లక్ష్యం న్యూస్)::పల్నాడు జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే లక్ష్యంగా కార్డెన్ %డ% సెర్చ్ ఆపరేషన్లు విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐపీఎస్ తెలిపారు. సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని, సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేసే వారిని గుర్తించి, ప్రజలకు "మేమున్నాము" అనే భరోసా కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చీకటి కాలనీలో మరియు నకరికల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని కుంకలగుంట గ్రామాలలో ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక కార్డెన్ %డ% సెర్చ్ కార్యక్రమాలు చేపట్టారు. ఈ ఆపరేషన్లలో రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్, పాత కేసుల్లోని నిందితులపై ప్రత్యేక నిఘా ఉంచి, వారి ఇళ్లు మరియు పరిసర ప్రాంతాలలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో చీకటి కాలనీలో సరైన పత్రాలు లేని 25 ద్విచక్ర వాహనాలు, 2 కత్తులు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా, కుంకలగుంటలో సరైన పత్రాలు లేని 36 ద్విచక్ర వాహనాలు, 10 కత్తులు, 2 గొడ్డళ్లు, మరియు 1 గడ్డపార స్వాధీనం చేసుకున్నారు.కార్డెన్ %డ% సెర్చ్ ఆపరేషన్లలో భాగంగా పోలీసులు ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించి, గ్రామస్తులతో సమావేశాలు ఏర్పాటు చేసి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. నాటుసారా, గుట్కా నియంత్రణ కోసం అనుమానితులు, పాత కేసుల్లోని నిందితుల ఇళ్లల్లో, పశువుల పాకలు, గడ్డివాములు, దుకాణాలు, బడ్డీ కొట్లలో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అక్రమ మద్యం జోలికి వెళితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. పాత కేసుల్లోని నిందితులతో సమావేశమై, పాత పంథా మానుకుని సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు.

చీకటి కాలనీలో జరిగిన ఈ కార్యక్రమంలో నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ పసుపులేటి రామకృష్ణ, రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై కిషోర్ , చిలకలూరిపేట టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సై రహమతుల్లా , ట్రాఫిక్ ఎస్సై వేణు , నాదెండ్ల ఎస్సై , యడ్లపాడు ఎస్సై మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# శివ శక్తి రేఖ ఉండే శివాలయాలు ఏవి.. అవి ఎక్కడున్నాయంటే...







మన దేశంలోని అనేక శివాలయాలు జ్యోతిర్లింగాలతో సంబంధాలను కలిగి ఉన్నాయి. అందులోనూ రామేశ్వరం నుంచి కేదార్‌నాథ్ మధ్య ఏడు శివాలయాలున్నాయి. అవన్నీ ఒకే రేఖపై ఉండటం విశేషం. ఈ 7 శివాలయాలకు, జ్యోతిర్లింగాలకు ఉన్న సంబంధమేంటో ఇప్పుడు తెలుసుకుందాం.. భారతదేశంలో పూర్వకాలం నుంచి ఎన్నో పురాతన ఆలయాలు ఉన్నాయి. వాటి నిర్మాణాలు, అందులో కొన్ని రహస్యాలు ఇప్పటికీ మిస్టరీగానే మిగిలిపోయాయి. వాటిలో అన్నింటికంటే ముఖ్యమైనవి శివాలయాలు, జ్యోతిర్లింగాలు.

ఈ దేవాలయాల్లో అనేక రహస్యాలు దాగున్నాయి. ముఖ్యంగా ఉత్తరభారతంలోని కేదార్‌నాథ్ ఆలయం నుంచి దక్షిణ భారతదేశంలోని రామేశ్వరం మధ్య లోతైన రహస్యాలున్నట్లు పెద్దలు చెబుతారు. కేదార్‌నాథ్, రామేశ్వరం రెండూ కూడా శివాలయాలే. ఈ రెండు ఆలయాల మధ్య దూరం దాదాపు 2,382 కిలోమీటర్లు. ఈ రెండు జ్యోతిర్లింగాల మధ్య ఏడు శివాలయాలున్నాయి. ఇవి కేదార్‌నాథ్, రామేశ్వరాన్ని కలుపుతాయని చాలా మంది నమ్ముతారు.

ఈ ఏడు ఆలయాలు ఒకే సరళ రేఖలో ఉండటం గమనార్హం. అంతేకాదు పంచభూతాలు(అగ్ని, నీరు, గాలి, భూమి, ఆకాశం) అని పిలిచే 5 దేవాలయాలు కూడా ఉండటం మరో విశేషం. ఈ సందర్భంగా 7 శివాలయాలు కేదార్‌నాథ్ మరియు రామేశ్వరాన్ని ఎలా కలిపాయో ఇప్పుడు తెలుసుకుందాం...

**దాదాపు 4 వేల ఏళ్ల క్రితం..**

ఈ ఏడు శివాలయాలు ఒకే సరళరేఖలో ఉండటం యాదృచ్ఛికం అయితే కాదు. ఎందుకంటే ఈ శివాలయాలు దాదాపు 4 వేల సంవత్సరాల క్రితం నిర్మించబడ్డాయి. ఈ సమయంలో ఒక ప్రదేశం అక్షాంశం, రేఖాంశాలను కొలిచేందుకు టెక్నాలజీ అందుబాటులో లేవు. అయినా కూడా ఈ ఆలయాలు స్పష్టమైన సరళ రేఖలో నిర్మించబడ్డాయి.

ఈ ఆలయాన్నీ ఒకే వరుసలో ఉన్నాయి. ఇవన్నీ వేర్వేరు సమయాల్లో స్థాపించబడినవి. అయితే ఈ ఆలయాలు ఏమైనా ప్రత్యేకమైన ఆలోచనతో నిర్మించబడ్డాయా లేదా అది కేవలం యాదృచ్ఛికంగా జరిగిందా అనేది చెప్పడం కొంత కష్టం.

అయితే ఈ ఆలయాల నిర్మాణం జరిగినప్పుడు అక్షాంశ, రేఖాంశాలను బట్టి ఏడు శివాలయాలను 'శివశక్తి రేఖ' అని పేర్లతో పిలిచారు. ఈ రేఖకు ఒక చివర ఉత్తరాన కేదార్‌నాథ్, దక్షిణాన రామేశ్వరం జ్యోతిర్లింగాలు ఉన్నాయి. ఈ శివ రేఖ ఉత్తరం నుంచి దక్షిణాన్ని కలుపుతుంది.

**కేదార్‌నాథ్ ఆలయం..**

ఉత్తరాఖాండ్‌లోని రుద్ర ప్రయాగ్ జిల్లాలో కేదార్‌నాథ్ ఆలయం ఉది. ఈ ఆలయాన్ని అర్ధ జ్యోతిర్లింగం అంటారు. ఈ ఆలయాన్ని జనమేజయుడు నిర్మించాడని, ఆది శంకరాచార్య పునర్నిర్మించాడని చెబుతారు. ఈ దేవాలయంలో భక్తులకు ఆరు నెలలు మాత్రమే దర్శించుకునందుకు అనుమతిస్తారు. మిగిలిన ఆరు నెలలు ఈ ఆలయ తలుపులు మూసుకునే ఉంటాయి. ఈ ఆలయం 79.0669 డిగ్రీల రేఖాంశంలో ఉంటుంది.

**కాళేశ్వరం..**

తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గోదావరి నదీ తీరాన కాళేశ్వరాలయంలో త్రిలింగదేశంగా ఈశ్వరుడు పూజలందుకుంటున్నాడు. అంటే మూడు లింగాల భూమి అని అర్థం. ఇక్కడి రెండు శివ లింగాలు శివుడు మరియు యమ చిహ్నంగా పరిగణించబడతాయి.

**శ్రీకాళహస్తీశ్వర ఆలయం..**

ఈ దేవాలయం ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లాలోని శ్రీకాళహస్తిలో ఉంది. ఇది తిరుపతి పుణ్యక్షేత్రం నుంచి దాదాపు 40 కిలోమీటర్ల లోపు దూరంలో మాత్రమే ఉంది. ఈ దేవాలయం పంచ భూతాలలో వాయు మూలాకానికి ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయం 79.6983 డిగ్రీల రేఖాంశంలో ఉంది.

**ఏకాంబరేశ్వర ఆలయం..**

ఈ ఆలయంలో పరమేశ్వరుడు భూమి మూలక రూపంలో పూజ లందుకుంటారు. ఈ శివాలయాన్ని పల్లవ రాజులు నిర్మించారని చరిత్ర ద్వారా తెలుస్తోంది. ఆ తర్వాత చోళులు, విజయనగర రాజులు దీన్ని మెరుగుపరిచారు. ఈ ఆలయం 79.42'00' రేఖాంశంలో ఉంది.

**అరుణాచలేశ్వరుని ఆలయం..అరుణాచలేశ్వరుని ఆలయం..**


ఈ శివాలయాన్ని తమిళ రాజ్యానికి చెందిన చోళవంశస్తులు నిర్మించారు. ఈ ఆలయం 79.0677 డిగ్రీల రేఖాంశంలో ఉంది. ఇక్కడి శివుడిని పూజించడం వారికి అనేక శుభ ఫలితాలు కలుగుతాయని చాలా మంది నమ్ముతారు.

ఈ ఆలయం చుట్టూ గిరి ప్రదక్షిణలు చేయడం వల్ల శుభ ఫలితాలొస్తాయని పండితులు చెబుతారు. ముఖ్యంగా పౌర్ణమి తిథి వేళ ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

**నటరాజ ఆలయం..**

తమిళనాడులోని చిదంబరంలో ఉన్న ఈ శివాలయం ఖగోళ మూలాకానికి ప్రసిద్ధి చెందింది. ఇక్కడ శివుడిని నటరాజ రూపంలో కొలుస్తారు. ఈ ఆలయం 79.6935 డిగ్రీల రేఖాంశంలో ఉంది.

# రాశిఫలాలు




**మేషం**

శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. ధనచింత ఉండదు. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేరుతాయి. బంధు, మిత్రులతో సరదాగా గడుపుతారు. ప్రయాణాల వల్ల లాభం చేకూరుతుంది. సమాజంలో గౌరవమర్యాదలు లభిస్తాయి. అన్నివిధాలా సుఖాన్ని పొందుతారు.

**వృషభం**

కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. సహనం వహించడం అన్నివిధాలా మేలు. బంధు, మిత్రులతో విరోధం ఏర్పడకుండా జాగ్రత్త పడటం మంచిది. అనవసర ధనవ్యయంతో రుణప్రయత్నాలు చేయాల్సి వస్తుంది. అనారోగ్య బాధలకు ఔషధసేవ అవసరం.

**మిథునం**

ఆర్థిక పరిస్థితిలో మార్పులు ఉండవు. కొన్ని ముఖ్యమైన పనులు వాయిదా వేసుకుంటారు. మానసిక చంచలంలో ఇబ్బంది పడతారు. సోమరితనం ఆవహిస్తుంది.పిల్లలపట్ల మిక్కిలి జాగ్రత్త వహిస్తారు. మంచి అవకాశాలను కోల్పోతారు.

**కర్కాటకం**

ఆకస్మిక ధనలాభంతో ఆనందిస్తారు. స్థిరాస్తులకు సంబంధించిన సమస్యలు పరిష్కరింపబడుతాయి. నూతన గృహకార్యాలపై శ్రద్ధవహిస్తారు. బంధు, మిత్రులతో కలిసి విందులు, వినోదాల్లో పాల్గొంటారు. దైవదర్శనం చేసుకుంటారు. భక్తిశ్రద్ధలు అధికమవుతాయి.

**సింహం**

నూతన వ్యక్తులను నమ్మి మోసపోకూడదు. సంఘంలో అప్రతిష్ట రాకుండా జాగ్రత్త పడటం మంచిది. ప్రయత్నకార్యాలకు ఆటంకాలు ఎదురవడంతో ఇబ్బంది పడుతారు. దైవదర్శనానికి ప్రయత్నిస్తారు. రుణప్రయత్నాలు ఆలస్యంగా ఫలిస్తాయి. సోదర వైరం కలిగే అవకాశం ఉంటుంది.

**కన్య**

మనస్సు చంచలంగా ఉంటుంది. బంధు, మిత్రులతో విరోధం ఏర్పడకుండా జాగ్రత్త పడటం మంచిది. అకాల భోజనం వల్ల అనారోగ్య బాధలను అనుభవిస్తారు.

ఆకస్మిక కలహాలకు అవకాశం ఉంటుంది. చెడు సహవాసానికి దూరంగా ఉండటానికి ప్రయత్నించాలి.

**తుల**

నూతనకార్యాలకు శ్రీకారం చుడతారు. బంధు, మిత్రుల సహకారం ఆలస్యంగా లభిస్తుంది. ప్రయత్నం మేరకు స్వల్ప లాభం ఉంటుంది. వృథా ప్రయాణాలు ఎక్కువగా చేస్తారు. వ్యాపార రంగంలో లాభాలు ఉంటాయి. రుణప్రయత్నాలు చేయవలసి వస్తుంది.

**వృశ్చికం**

విదేశయాన ప్రయత్నాలకు అనుకూలంగా ఉంటుంది. ప్రయాణాలు ఎక్కువగా చేస్తారు. మెలకువగా ఉండటం అవసరం. స్థానచలనం ఏర్పడే అవకాశాలు ఉంటాయి. రుణలాభం పొందుతారు. ఎలర్జీతో బాధపడేవారు జాగ్రత్తగా ఉండాలి. ప్రయత్నకార్యాలకు ఆటంకాలుంటాయి.

**ధనుస్సు**

కుటుంబ కలహాలు దూరమవుతాయి. చెడు పనులకు దూరంగా ఉండటం మంచిది. ప్రయత్నకార్యాలకు ఆటంకాలు ఎదురవుతాయి. వృథా ప్రయాణాల వల్ల అలసట చెందుతారు. అందరితో స్నేహంగా ఉండటానికి ప్రయత్నించాలి. ఆర్థిక ఇబ్బందులు స్వల్పంగా ఉంటాయి.

**మకరం**

సహ ఉద్యోగులకు సహకరించే అవకాశం లభిస్తుంది. తలచిన కార్యాలన్నీ విజయవంతంగా పూర్తిచేసుకోగలుగుతారు. బంధు, మిత్రుల మర్యాద మన్ననలను పొందుతారు. అనారోగ్య బాధలు ఉండవు. మీ ఆలోచనలు ప్రణాళికాబద్ధంగా ఉంటాయి. అనుకూల పరిస్థితులు ఏర్పడుతాయి.

**కుంభం**

నూతన, వస్తు, వస్త్ర ఆభరణాలను పొందుతారు. మీ మంచి ప్రవర్తనను ఇతరులు ఆదర్శంగా తీసుకుంటారు. ప్రయత్నకార్యాలన్నింటిలో విజయాన్ని సాధిస్తారు. దైవదర్శనం చేసుకుంటారు. స్థిరాస్తులకు సంబంధించిన సమస్యలు పరిష్కరించుకుంటారు. కళలందు ఆసక్తి పెరుగుతుంది.

**మీనం**

కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. ఆరోగ్యం గురించి శ్రద్ధ వహించాలి. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతారు. నూతనకార్యాలు ప్రారంభించకుండా ఉంటే మంచిది. ఆత్మీయుల సహాయ సహకారాలకోసం సమయం వెచ్చించాల్సి వస్తుంది.

# ప్రతిరోజూ ఈ పనులు చేస్తే లక్ష్మీదేవిని ప్రసన్నం చేసుకోవచ్చు...!



మనలో ప్రతి ఒక్క వ్యక్తి మంచి ఆదాయం కావాలని కోరుకుంటాడు. అయితే లక్ష్మీదేవి అనుగ్రహం ఉన్న వారికి మాత్రమే వారి జీవితంలో భారీగా సంపద లభిస్తుంది. ఎందుకంటే సంపదకు దేవతగా లక్ష్మీదేవినే భావిస్తారు. హిందూ పురాణాల ప్రకారం, లక్ష్మీదేవి ఆశీస్సులు ఉండే వారికి తమ జీవితంలో ఎప్పటికీ ధనానికి, ధాన్యానికి కొరత అనేదే ఉండదు. అందుకే అందరూ లక్ష్మీదేవిని నిత్యం భక్తి శ్రద్ధలతో కొలుస్తారు. అయితే ఆ తల్లి ఎక్కువ సమయం ఒకే చోట ఉండదు. అందుకే ఆ లక్ష్మదేవి మీ ఇంట్లో ఎక్కువ సమయం ఉండేందుకు శాస్త్రాల ప్రకారం కొన్ని పనులు చేయాలి. అప్పుడే లక్ష్మీదేవి ప్రత్యేక అనుగ్రహం మీపై ఉంటుంది. మీ ఇంట్లో ఆనందం, శ్రేయస్సు కూడా ఉంటాయి.

శాస్త్రాల ప్రకారం తులసి దేవిని లక్ష్మీ స్వరూపంగా భావిస్తారు. తులసి మొక్క ఉన్న ఇంట్లో విష్ణుమూర్తి అనుగ్రహం కచ్చితంగా ఉంటుంది. అందుకే మీ ఇంట్లో తులసి మొక్కను నాటాలి. ప్రతిరోజూ తులసి మొక్కకు పూజ చేసి నీరు సమర్పించాలి. తులసిని ఇంటికి ఈశాన్య దిశలో నాటాలి. ఆదివారం, బుధవారాల్లో తప్ప తులసి మొక్కను తాకడం వల్ల మీ శరీరం శుద్ధి అవుతుందని, రోగాలు దూరమవుతాయని చాలా మంది నమ్ముతారు. తులసి దర్శనం వల్ల పాపాలు తొలగిపోతాయి. ఈ కారణంగా మీ ఇంటి ప్రాంగణంలో తులసి మొక్కను నాటాలి. శాస్త్రాల ప్రకారం, మీ ఇంట్లో ప్రతికూల శక్తులను తొలగించడానికి ఆవు పేడతో చేసి బెరణిపై ధూపం కాల్చాలి. ఆ పొగ ఇంట్లోని ప్రతి మూలకు చేరేలా చూడండి. ఈ పనిని ప్రతి మంగళవారం, గురువారం, శనివారం రోజున చేయాలి. దీని వల్ల మీ ఇంట్లో ప్రతికూల శక్తులు తొలగిపోయి సానుకూల వాతావరణం ఏర్పడుతుంది. అంతేకాదు మీ ఇంటి పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలి.దీపం వెలిగించాలి..లక్ష్మీదేవి ప్రత్యేక అనుగ్రహం కావాలనుకునే వారు ప్రతి శనివారం సాయంత్రం ఇంటి ప్రధాన ద్వారం దగ్గర అరలి చెట్టు కింద ఆవాల నూనె దీపం వెలిగించాలి. అరటి చెట్టు కింద దీపం వెలిగించిన తర్వాత ఆ చెట్టుకు మూడుసార్లు ప్రదక్షిణలు చేయాలి. ఇలా చేయడం వల్ల లక్ష్మీదేవి ప్రత్యేక అనుగ్రహం మీపై ఉంటుంది.శాస్త్రాల ప్రకారం, ప్రతి నెలా మీ వేతనంలో కొంత భాగాన్ని దేవుని పేరు మీద ఆలయానికి విరాళంగా ఇవ్వాలి. దీని వల్ల దేవుడి దయ మీపై ఉండేలా చేస్తుంది. మీ దగ్గర ఉన్న ఆదాయాన్ని కొంత భాగం సామాజిక సేవకు, మరికొంత భాగం ఖర్చులకు, పెట్టుబడులకు ఉపయోగించాలి. ఇలా చేయడం వల్ల మీరు లక్ష్మీదేవి ఆశీస్సులను పొందుతారు.పైన చెప్పిన నాలుగు పరిహారాలను ప్రతిరోజూ భక్తి శ్రద్ధలతో చేయడం వల్ల లక్ష్మీదేవి అనుగ్రహాన్ని పొందొచ్చు. మీరు కూడా లక్ష్మీదేవి ప్రత్యేక ఆశీస్సులు కావాలంటే ఇవి ప్రయత్నించండి.. మంచి ఫలితాలను పొందండి...

# గమనాన్ని మార్చుకోనున్న 2025లో బృహస్పతి..

# ఈ రాశుల వారిపై ధన కనక వర్షం



జ్యోతిషశాస్త్రంలో అన్ని గ్రహాలు ఒక నిర్దిష్ట కాలం పూర్తయిన తర్వాత రాశి నుంచి మరొక రాశిలోకి అడుగు పెడతాయి. తమ రాశుల గమనాన్ని మార్చుకుంటాయి. ఈ గ్రహాల మార్పులు మొత్తం 12 రాశులను వివిధ మార్గాల్లో ప్రభావితం చేస్తాయి. ఈసారి వృషభ రాశిలో దేవ గురువు బృహస్పతి అడుగు పెట్టనున్నాడు. జ్యోతిష్య శాస్త్రంలో దేవతల గురువు అయిన బృహస్పతిని చాలా ముఖ్యమైనది గ్రహంగా భావిస్తారు. జ్ఞానం, ఉపాధ్యాయులు, పిల్లలు, అన్నయ్య, మతపరమైన కార్యకలాపాలు, పవిత్ర స్థలాలు, సంపద, దాతృత్వం, పుణ్యం, వృద్ధి మొదలైన వాటికి బాధ్యత వహించే గ్రహం గురువు. బృహస్పతి ప్రత్యక్ష కదలిక వల్ల కొన్ని రాశుల వారు విశేష ప్రయోజనాలను పొందనున్నారు.

**బృహస్పతి ఎప్పుడు ప్రత్యక్షంగా మారుతుంది?**

జ్యోతిష్య శాస్త్రం ప్రకారం ఈ సమయంలో దేవగురు బృహస్పతి తిరోగమనంలో కదులుతున్నాడు. 2025 సంవత్సరంలో వృషభరాశిలో ప్రత్యక్షంగా మారతున్నాడు. బృహస్పతి ప్రత్యక్షంగా మారిన వెంటనే కొన్ని రాశుల వ్యక్తులపై సానుకూల ప్రభావాన్ని చూపనున్నాడు. కొన్ని రాశులకు చెందిన ఈ వ్యక్తులు అపారమైన సంపదను పొందవచ్చు.

మేష రాశి దేవగురువు బృహస్పతి ప్రత్యక్షంగా వృషభరాశిలో సంచరించడం వల్ల మేష రాశి వారికి అనుకూల ప్రభావం ఉంటుంది. అటువంటి పరిస్థితిలో మేష రాశి వారు ఆకస్మిక ఆర్థిక లాభం పొందవచ్చు. నిరుద్యోగులకు ఉపాధి లభించవచ్చు. ఉద్యోగస్తులు జీతాలు పెరిగే అవకాశం ఉంది. అంతేకాదు ఆర్థిక పరిస్థితి మెరుగై కుటుంబంలో సమన్వయం పెరుగుతుంది.

కర్కాటక రాశి కర్కాటక రాశి వారికి బృహస్పతి ప్రత్యక్ష కదలికల వలన శుభాలను తెస్తుంది. అటువంటి పరిస్థితిలో కర్కాటక రాశి వారికి వ్యాపారంలో పురోగతితో పాటు ఆర్థిక ప్రయోజనాలు లభిస్తాయి. భవిష్యత్తులో భారీ ప్రయోజనాలను తీసుకురాగల మూలధన పెట్టుబడికి ఇది మంచి సమయం. నిలిచిపోయిన డబ్బును తిరిగి పొందే అవకాశం ఉంది. అంతేకాదు వైవాహిక జీవితంలో కొనసాగుతున్న సమస్యలు తగ్గుతాయి.

సింహ రాశి దేవగురువు బృహస్పతి ప్రత్యక్ష కదలిక సింహ రాశి వారికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ కాలంలో సింహ రాశికి చెందిన వ్యక్తులు ఆర్థిక లాభాలతో పాటు వృత్తి, వ్యాపారాలలో పురోగతిని పొందే అవకాశం ఉంది. ఉద్యోగంలో ప్రమోషన్‌తో పాటు కొత్త బాధ్యతలను పొందవచ్చు. వ్యక్తిగత జీవితం సాధారణంగా ఉంటుంది.

**మరిన్ని ఆధ్యాత్మిక వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి..**

నోట్ : పైన తెలిపిన విషయాలు పలువురు పండితుల సూచనలు, వారి తెలిపిన అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే.. వీటిలో ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవని పాఠకులు గమనించాలి.

# ఒక్కసారిగా పడిపోయిన టమాటా, మిర్చి ధరలు, చెత్తలో పారబోస్తున్న రైతులు

నిన్న మొన్నటి వరకు చుక్కల్ని తాకిన టమాటా, మిర్చి ధరలు ఒక్కసారిగా పడిపోయాయి. పంటలు దెబ్బతిని ధరలు అమాంతం పెరిగితే ఇప్పుడు కొనేవాళ్లు లేక పారబోయాల్సి వస్తోంది.ఏపీ మార్కెట్లను ముంచెత్తిన టమాటా, మిర్చి, కొనేవారు లేక వృధా ఏపీ మార్కెట్లను ముంచెత్తిన టమాటా, మిర్చి, కొనేవారు లేక వృధా రుపాయలకు చేరువైన కిలో టమాటాను ఇప్పుడు వ్యవసాయ మార్కెట్లలో కనీసం రుపాయి ధరకి కూడా కొనడం లేదు. ఏపీతో పాటు తెలుగు రాష్ట్రాల మార్కెట్లకు కర్నూలు, మదనపల్లి మార్కెట్ల నుంచి పెద్ద ఎత్తున టమాటా విక్రయాలు జరుగుతుంటాయి. మూడు నెలల క్రితం అకాల వర్షాలతో పంటలు నష్టపోవడంతో ధరలు అమాంతం పెరిగాయి. కొత్త పంట చేతికి వచ్చే సరికి ధరలు పడిపోయాయి. దీంతో కర్నూలు జిల్లా పత్తికొండ మార్కెట్లో గురువారం టమాటా రైతులు ఆందోళనకు దిగారు. పత్తికొండ- గుత్తి రహదారిలో రైతుల ఆందోళనకు దిగారు. వ్యవసాయ మార్కెట్లలో టమాటా, మిర్చి ధరలు గురువారం ఒక్కసారిగా పడిపో యాయి. కిలో టమాటా రూపాయి కంటే తక్కువ ధరకు కొనుగోలు చేస్తామని చెప్పడంతో రైతులు హతాశులై మార్కెట్లలో పారబోశారు. కర్నూలు జిల్లా పత్తికొండ మార్కెట్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. దళారుల దోపిడీని నిరసిస్తూ



పత్తికొండ- గుత్తి ప్రధాన రహదారిపై నిరసనకు దిగారు. నాణ్యత ఉన్న పంటకు గిట్టుబాటు ధర కూడా ఇవ్వకపోవడంతో రైతులు ఆగ్రహంతో రగిలిపోయారు. మార్కెట్లలో వ్యాపారులు కుమ్మక్కై తక్కువకు ధరలకు వేలం పాడుతుండటంపై రైతులు రగిలిపోయారు. కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో టమాటా పంట ఒక్కసారిగా రావడంతో ధరలు ఒక్కసారి పడిపోయినట్టు మార్కెట్ యార్డు కార్యదర్శి చెబుతున్నారు. వారం రోజు లుగా టమాటా ధరల్లో హెచ్చుతగ్గులు ఉన్నా పూర్తిగా పడి పోలేదని నాణ్యతలేని పంటకు మాత్రమే వ్యాపారులు తక్కువ ధరకు అడిగారని తోటల్లో సాగు చేసిన టమాటా క్వింటాలు ధర రూ.1,800 వరకు పలికిందని మెట్ట భూముల్లో సాగు చేసిన పంట నాణ్యత దెబ్బతినడంతో తక్కువ ధర పలుకుతోందని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రైతు బజార్లలో కిలో టమాటా ధర 25 గా ఉంది. కర్నూలు జిల్లా పత్తికొండ వ్యవసాయ మార్కెట్లో మాత్రం గురువారం కిలో ధర రుపాయి నుంచి 8 రూపాయల వరకు పలికింది. పత్తి కొండ వ్యవసాయ మార్కెట్‌లో నిత్యం 200 టన్నుల కొనుగోళ్లు జరుగుతాయి. పత్తికొండలో కొనుగోలు చేసిన వ్యాపారులు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, రాష్ట్రాలకు ఎగుమతి చేస్తారు. ప్రస్తుతం ఇతర రాష్ట్రాల్లో కూడా పంటలు అందుబాటులోకి రావడంతో పత్తికొండ నుంచి ఎగుమతి అయ్యే టమాటాకు డిమాండ్ తగ్గింది. దీంతో వ్యాపారులు ధర తక్కువకు కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్లో కనీస ధరలు కూడా లేకుండా కొనడంపై రైతులు ఆగ్రహంతో టమాటాలను మార్కెట్లోనే పారబోసి వెళ్లిపోయారు. కొందరు పత్తికొండ రహదారిపై ఆందోళనకు దిగారు. ాపట్ల జిల్లా సంతమాగులూరులో మిర్చి ధరను తగ్గించడంతో రైతులు రోడ్డుపై పారబోశారు. బహిరంగ మార్కెట్లో క్వింటాలు ధర రూ.3వేలు ఉంటే వ్యవసాయ మార్కెట్లో రూ.1200మాత్రమే చెల్లిస్తుండటంతో రైతులు పంటను చెత్తలో పారబోశారు. సంతమాగలూరు మండలం కొమ్మాలపాడులో చేలలో కోసిన పంటను చెత్త కుప్పలో పారబోశారు.

# ఆస్టర్ పూలకు మంచి డిమాండ్.!





బొకేలు, ఫంక్షన్లలో డెకరేషన్ కోసం ఉపయోగిస్తున్న సువాసనలు వెదజల్లే పూలకు ప్రస్తుతం మంచి డిమాండ్ ఉంది. ఒకప్పుడు కేవలం లిల్లీ, గులాబీ పూలను మాత్రమే డెకరేషన్లో వాడేవారు. ప్రస్తుతం అందంతో పాటు సువాసనలు వెదజల్లుతూ అందరినీ ఆకట్టుకుంటున్న పూలు జాబితాలోకి ఆస్టర్ పూలు కూడా వచ్చి చేరాయి. మార్కెట్లో ప్రస్తుతం వీటికి మంచి డిమాండ్ ఉండటంతో రైతులు ఆరు బయట, పాలీ, గ్రీన్ హౌజ్ లు ఏర్పాటు చేసి సాగు చేసేందుకు ముందుకు వస్తున్నారు. సాధారణంగా చల్లని వాతావరణంలో మాత్రమే పండే ఈ పంట తెలుగు రాష్ట్రాల్లో కూడా సాగు చేస్తూ లాభాలు అర్జిస్తున్న రైతులు ఎందరో ఉన్నారు. ఈ మొక్క వేర్లు కూడా నేలపైనే ఉంటాయి. కాబట్టి.. నీటి ఎద్దడిని, అధిక వర్షాలను తట్టుకోలేదు. అయినప్పటికీ కొంతవరకు ఉష్ణోగ్రతను తట్టుకొని దిగుబడినిస్తుంది. ఈ పంట సాగు చేస్తున్న నేల ఎప్పటికీ తేమగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలి. ఈ మొక్క రకం ఆధారంగా నాటిన 70-80 రోజులకే దిగుబడి మొదలవుతుంది.అధిక ఉష్ణోగ్రతను కొంత వరకు తట్టుకుంటుంది. నీటి సౌకర్యం ఉంటే వేసవిలో కూడా సాగు చేయవచ్చు. ఆస్టర్లో పింక్, ఊదా, తెలుపు రంగు రకాల్లో పూలు ఉన్నాయి. అధిక దిగుబడితో పాటు ఆకర్షణీయంగా కనిపించే ముద్ద, పలుచని రకాల పూలకు మంచి డిమాండ్ ఉంది. కాబట్టి మార్కెటింగ్ ఇబ్బంది లేకుండా.. రైతు లాభాలు పొందవచ్చు. సారవంతమైన అన్ని రకాల నేలల్లో ఈ సాగు చేపట్టవచ్చు. ప్రధానంగా నీరు ఇంకే ఎర్ర గరప నేలలు సాగుకు అనువుగా ఉంటాయి. ఈ సాగు చేపట్టాలనుకుంటే సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో నారు పోసుకోవాలి. జనవరి నుంచి ఫిబ్రవరి వరకు దిగుబడి వస్తుంది. మొక్క నాణ్యతతో ఉండాలంటే నారు దశలోనే జాగ్రత్తలు వహించాలి. ఎకరా చేనులో సాగు చేయాలంటే దాదాపు 1-1.5 కిలోల విత్తనం సరిపోతుంది. మొక్కలు-వరుసల మధ్య 30 సెంటీమీటర్ల దూరం పాటించి విత్తుకోవాలి. ఈ సాగులో చీడల సమస్య కూడా పెద్దగా ఉండదు. ఈ పంట కాలం 4 నెలలు. దిగుబడి వస్తున్న కొద్దీ కోతలు చేపడుతుంటారు. ఒక పంటలో దాదాపు 10-15 కోతలు చేపట్టే అవకాశం ఉంటుంది. మేలైన సస్యరక్షణ చర్యలు చేపడితే దాదాపు ఎకరాకు 4-5 టన్నుల దిగుబడి సాధించవచ్చు.

# కాసుల పంట డ్రాగన్ ఫ్రూట్

## సాగు వివరాలు - ప్రభుత్వ ప్రోత్సాహం

కొత్త పంటలు సాగు చేస్తూ అధిక దిగుడులు సాధించడం కోసం తెలుగు రైతులు ప్రత్యామ్నాయ పంటలపై ఆసక్తి చూపిస్తున్నారు. ఇందులో ప్రధానంగా డ్రాగన్ ఫ్రూట్ ఒకటి. మొదట్లో అధిక పెట్టుబడి అవుతున్నప్పటికీ రైతులకు అధిక లాభాలు తెచ్చిపెడుతోన్న పంట ఇది. ఒక్కసారి నాటితే దాదాపు 15-20 ఏళ్లపాటు దిగుబ డినివ్వడం, ఆశించిన దానికంటే ఎక్కువే ఆదాయం వస్తుండటంతో రైతులు సాగుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఇందులో ఉన్న పెద్ద సమస్యల్లా.. అధిక పెట్టుబడి. మొక్కలు, ఎరువులు, పోల్స్, ప్రధాన పొలం తయారీ, ట్రాన్స్పోర్ట్ ఛార్జీలు, డ్రిప్, కూలీ ఖర్చులన్నీ కలిపి ఎకరాకు దాదాపు రూ.6 లక్షలకు పైనే ఖర్చవుతుంది. ఈ ఫ్రూట్లో అధిక రోగనిరోధక శక్తి ఉండటం, ఔషధాల తయారీలో ఉపయోగించడంతో ప్రస్తుతం మార్కెట్లో భారీ డిమాండ్ ఏర్పడింది. విదేశాల్లో పండించే ఈ పంటకు అనుకూలమైన నేలలు మన దేశంలో ఉండటం విశేషం. దీంతో పాటు విత్తిన ఏడాది లోపే దిగుబడి మొదలై ఎక్కువ రోజులు రైతు లాభపడవచ్చు. 20-30 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత, నేల %జూ౦% 5.5 నుంచి 7 వరకు ఉన్న నేలల్లో ఈ మొక్క బాగా పెరుగుతుంది.

**ఎకరాకు 4 టన్నుల దిగుబడి:**

రసాయన ఎరువులతో సేద్యం చేయడం కంటే, సేంద్రియ విధానంలో సాగు చేస్తే అధిక లాభాలు, నాణ్యమైన దిగుబడులు పొందవచ్చని అనుభవమున్న రైతులు అంటున్నారు. కేవలం మొదటి ఏడాది పెట్టుబడి పెడితే మళ్లీ మీకు పెద్దగా ఖర్చేమీ ఉండదు. ఈ మొక్కలు, పండ్లను జంతువులు తినవు. చీడపీడల బెడద తక్కువే. మార్కెట్లో ప్రస్తుతం కిలోకు ధర రూ.150-200 వరకు పలుకుతోంది. మేలైన సేద్యం చేపడితే ఒక్కసారి పంట కోసినప్పుడు ఎకరాకు 2-4- టన్నులకు పైనే దిగుబడి వస్తుంది. టన్నుకు దాదాపు రూ.1.5లక్షల పైనే ఆదాయం ఉంటుంది. నాటుకున్న రెండో సంవత్సరం నుంచి రూ.9 లక్షల నికర దిగుబడి తీసుకోవచ్చు.

**సాగు వివరాలు:**

ఇది తీగ మాదిరిగా పాకుతూ పెరుగుతుంది. కాబట్టి కొమ్మలు వాలిపోకుండా ఎకరాకు దాదాపు 500 సిమెంట్ పోల్స్ను 10ఐ7



ఫీట్ల దూరంతో నాటుకోవాలి. పోల్ పై ఓ రౌండ్ సిమెంట్ బిళ్లను అమర్చాలి. కొందరు రైతులు టైర్లను అమరుస్తున్నారు. దీని ద్వారా మొక్కకు వేడి ఎక్కువ తాకి, కాయ, కాండం కుళ్లే అవకాశాలు ఉన్నాయి. ఒక్కో పోల్కు 4 మొక్కలు నాటుకోవాలి. అవి కిందికి వాలిపోకుండా.. తీగలు, ట్యూబ్లో గట్టిగా కట్టాలి.

**ప్రభుత్వ ప్రోత్సాహం:**

నీరు నిలువని సారవంతమైన అన్ని రకాల నేలలు, ప్రధానంగా ఇసుక నేలలు అనుకూలంగా ఉంటాయి. ఎంచుకున్న మొక్క రకాన్ని బట్టి ప్రతీ 15 రోజులకు ఒకసారి నీటిని అందించాలి. డ్రిప్ విధానం ద్వారా నీటిని అందిస్తే మొక్కలకు సమృద్ధిగా నీరు అంది, ఏకరీతిన పెరుగుతాయి. ఎకరం భూమిలో దాదాపు 1,800-2వేల వరకు మొక్కలు నాటుకోవాలి. ఒక చెట్టు దాదాపు 40-50 పండ్లనిస్తుంది. ఒక్కో పండు 400-500 గ్రాములు ఉంటుంది. సాధారణంగా రకాన్ని బట్టి, జూన్ నుండి డిసెంబర్ వరకు నెలకు ఒక పంట చొప్పున వస్తుంది. ఇందులో తెలుపు, ఎరుపు రకాలుంటాయి.

చాలా వరకు కొనుగోలుదారులు ఎరుపు రకాన్ని ఇష్టపడుతుంటారు. రుచికి తియ్యగా, అధిక ఔషధ గుణాలుండటంతో కొనుగోళ్లు ఎక్కువ జరుగుతున్నాయి.

కాబట్టి మీ నేల స్వభావం, మార్కెటింగ్ చూసుకున్న తర్వాతే సాగు మొదలుపెట్టండి. ప్రస్తుతం దీని సాగుకు ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో రైతుకు కొంత వరకు ఆసరా అవుతోంది. నర్సరీల నుంచి మొక్కలు తెప్పించడం, గుంతలు తీయించడం, డ్రిప్ సౌకర్యం కల్పించడం వంటివి ప్రభుత్వమే చేస్తుంది. సాగుకు అధిక ఖర్చులు ఉండటంతో అర ఎకరానికి మాత్రమే రాయితీ ఇస్తుంది.

# పెటునియా పూల సాగు.!





పెటునియా ఎండాకాలంలో మాత్రమే పూసే వార్షిక మొక్క. కొన్ని రకాల పెటునియాలు బహు వార్షిక మొక్కలు. ఇది సొలనేసియా కుటుంబంలో చెందిన మొక్క. పెటునియా పూలు గరాటు ఆకారంలో ఉంటాయి. సంకరణ పద్ధతి ద్వారా వివిధ రకాల పూలు తయారు చేస్తారు. పెటునియా మొక్కలు బోర్డర్ మొక్కగా, కుండీలలో పెంచటానికి, వేలాడే పూల కుండీలలో వివిధ రకాలుగా పెంచవచ్చును. ట్రంపెట్ ఆకారంలో ఉన్న పెటునియా పూలు ఎండాకాలంలో ఫ్లవర్ బెడ్‌లలో, కిటికీలలో అలంకరణకు పెట్టి కుండీలలో పెంచుకోవచ్చు.

**రకాలు :** ఫ్లెమ్ ఫ్లెట్, రోజ్ స్టార్, షుగర్ డాడీ, కార్పెట్ సిరీస్, వేవ్ బ్లూ, ఫాంటసీ, మొదలగు రకాలు వివిధ రంగులలో, ఆకృతులలో పూలు వస్తాయి.

**వాతావరణం :** పెటూనియా మొక్కలు సూర్యకాంతి చానా అవసరం, సుమారుగా 5-6 గంటలు సూర్యకాంతి పడితే ఈ మొక్కలు బాగా పెరుగుతాయి. నీడ ప్రాంతంలో పెంచితే తక్కువుగా పూలు వస్తాయి.

**నేలలు :** మంచి సారవంతమైన ఎర్ర నేలలు, ఇసుక నేలలు సాగుకు అనుకూలం, నేల ఉదజని సూచిక 6-7 ఉంటే మొక్క బాగా పెరుగుతుంది. ఉదజని సూచిక 7 కన్నా తక్కువుగా ఉంటే మొక్కలో ఇనుము లోపం తలెత్తుతుంది.

**ప్రవర్ధనము :** విత్తనం ద్వారా ప్రవర్ధనము : గ్రాండిఫ్లోర్ రకానికి చెందిన పెటూనియా మొక్కలను విత్తనం ద్వారా సాగుచేయవచ్చు. విత్తనం నాటడానికి ముందు నేలను బాగా దున్ను కోవాలి. దానికి కుళ్ళిన పశువుల ఎరువును కలుపుకొని నాటడానికి ఒక రోజు ముందు బాగా నీరు పెట్టాలి. 20-22% ఉష్ణోగ్రత వద్ద విత్తనం బాగా మొలకెత్తుతుంది. మొక్క వారం రోజుల వయసులో వేరు కుళు ళ్ళ సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

లేత కాండం మొక్కల ద్వారా ప్రవర్ధనము : సుమారు 3 ఇంచెస్ పొడవుగల లేత కాండం మొక్కలు కాండం చివర కొన నుండి తీసుకోవాలి. సగం పొడవున వరకు ఆకులను తీసివేయాలి. ముందుగా సిద్ధం చేసి పెట్టుకున్న మట్టి మిశ్రమంలో నాటుకోవాలి.

**నాటడం :** ఎప్పుడు అయితే కొమ్మకు 3 - 4 వరుసల ఆకులు వస్తాయో అప్పుడు వాటిని తీసి కుండీలలో నాటుకోవాలి. నాటడానికి ముందు కుండీలోని మట్టి మిశ్రమాన్ని పూర్తిగా తడిచేయాలి లేదా వివిధ ప్రదేశాలలో అలంకారం కోసం బెడ్డింగ్స్‌గా, బోర్డర్స్‌గా, గుంపులుగా ఈ మొక్కలను నాటుకోవచ్చు. ఎరువులు నాటడానికి ముందు నేలలో కుళ్ళిన పశువుల ఎరువును వేసుకోవాలి. నాటిన తరువాత 450 గ్రా. 10-10-10 ఎరువును చదరపు మీటరు వైశాల్యంలో ఉన్న నేలకి వేయాలి.

**నీటియాజమాన్యం :** పెటునియా మొక్క కొంత వరకు ఎండను తట్టుకుంటుంది. కానీ నేల రకాన్ని బట్టి, నేలలోని తేమ శాతాన్ని బట్టి వారానికి ఒక్క సారి కానీ, రెండు సార్లు కానీ నీటిని ఇవ్వాలి.

**తలలు తుంచడం :** మొక్క 15 సెంటీ మీటరు పొడవు పెరిగిన తరువాత తలలు తుంచడం చేయాలి. పెటునియాలలో తలలు తీయడం వల్ల శాఖీదు పెరుగుదల తగ్గి, పక్క కొమ్మలు ఎక్కువుగా వచ్చి పూలు ఎక్కువుగా వస్తాయి. ఎండిపోయిన పూలను తుంచివేయడం వలన కూడా కొత్త పూలు ఎక్కువుగా వచ్చే అవకాశం ఉంది.

**ప్రూనింగ్ :** ఎండాకాలం బాగా ముదిరిన తరువాత పెటునియా మొక్క కాండం బాగా పెరిగి వాటి చివరన పూలు వస్తాయి. ఇలాంటి సందర్భం లో కాండను ప్రూనింగ్ చేయడం ద్వారా ఎ క్కువుగా పక్క కొమ్మలు వచ్చి ఎక్కువ పూలు పూస్తాయి.

## ఎడిటోరియల్

# మానవత్వానికి పట్టంగట్టిన మహనీయుడు

850 సంవత్సరాల క్రితమే ప్రజాస్వామ్య జ్యోతి ప్రగల్భింపజేసిన మహాత్ముడి కథ ఇది! అపూర్వ ప్రజాస్వామ్యవాది మహాత్మా బసవేశ్వరుడు, సమానత్వ జ్యోతిగా, సామాజిక న్యాయ గర్జనగా చరిత్ర పుటల్లో శాశ్వతంగా నిలిచిన సామాజిక విప్లవకారుడు, విశ్వగురు, మహా మానవతావాది, సంఘ సంస్కర్త. 12వ శతాబ్దంలో కుల, మత, వర్గ, వర్ణ వ్యవస్థలకు వ్యతిరేకంగా గళమెత్తి, స్త్రీ-పురుష అసమానతలను తొలగించడానికి కృషి చేసిన అభ్యుదయవాది. భారతదేశ మానవ హక్కుల చరిత్రలో తొలిపేజీని రాసిన గొప్ప మహనీయుడు, మానవ కల్యాణం కోసం స్వతంత్ర సమాలోచనలు చేసిన మొదటి వ్యక్తి, మూఢాచారాలను ధిక్కరించిన ధీరుడు, అనుభవ మంటపం ద్వారా ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిన మార్గదర్శకుడు. 'దేహమే దేవాలయం,' 'చేసే పనే దైవం' వంటి సందేశాలతో మానవతా విలువలను ప్రపంచానికి ప్రసాదించారు. కుల, మత, లింగ, వర్గ భేదాలతో కూడిన సమాజంలో అసమానతలను సవాలు చేస్తూ, %ఎవజూవఅఎవత్ం%:1, ఆయన రగిలించిన సామాజిక సంస్కరణ జ్యోతి నేటికీ స్ఫూర్తినిస్తోంది. 1134లో కర్ణాటకలోని బాగవాడి గ్రామంలో శైవ బ్రాహ్మణ కుటుంబంలో మాదిరాజు, మాదాంబిక దంపతులకు జన్మించిన బసవన్న బాల్యంలోనే మూఢాచారాలను ప్రశ్నించాడు. ఎనిమిదో ఏట ఉపనయనం చేయాలన్న తండ్రి మాటను తిరస్కరించి, అక్క నాగాంబిక వద్ద గురుకులంలో వేద శాస్త్రాలు, పురాణాలు, సాహిత్యం, గణితం, సంగీతం వంటి విద్యలలో ప్రావీణ్యం సంపాదించాడు. బిజ్జల చక్రవర్తి కొలువులో చేరి, మేనమామ బలదేవర కుమార్తెను వివాహమాడి, ప్రధానమంత్రి పదవికి ఎదిగాడు. నీతి, నిబద్ధత, సమాజసేవల ద్వారా ధర్మ పరిపాలనను ముందుకు నడిపించాడు. 12వ శతాబ్దంలో బసవన్న స్థాపించిన అనుభవ మంటపం ప్రపంచ చరిత్రలో మొట్టమొదటి ప్రజాస్వామ్య వేదికగా నిలిచింది. కుల, మత, లింగ, వర్గ భేదాలకు అతీతంగా, స్త్రీలు, దళితులు సమానంగా చర్చల్లో పాల్గొన్నారు. 'ప్రతి మనిషి ఒక ఓటు' సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టారు. మహిళలు వేదాలు బోధించి, నిర్ణయ ప్రక్రియలో కీలక పాత్ర పోషించారు. ఇష్టలింగ ధారణ ద్వారా ఆధ్యాత్మిక సమానత్వాన్ని నెలకొల్పారు. అస్పృశ్యతను సవాలు చేసిన ఈ వేదిక నేటి పార్లమెంట్‌లకు స్ఫూర్తిగా నిలుస్తుంది. బసవేశ్వరుడు స్థాపించిన లింగాయత ధర్మం సమానత్వం, న్యాయానికి ప్రతీక. 'శ్రమే పూజ, కాయకమే కైలాసం' సిద్ధాంతంతో బాల్య వివాహాలు, సతీసహగమనం, నరబలి, పశుబలి వంటి మూఢాచారాలను నిర్మూలించారు. ఇష్టలింగ ధారణ ద్వారా ప్రతి భక్తుని స్వాతంత్ర్యాన్ని, కులాంతర వివాహాలను, దళితుల ఆలయ ప్రవేశాన్ని ప్రోత్సహించారు. 'పుట్టుకతో కాదు, కర్మతో గొప్పతనం' అంటూసమానత్వాన్ని బలపరిచారు. నిరాకార శివుడే సర్వేశ్వరుడని, శివతత్వ ప్రచారంతో లింగాయత ధర్మానికి బీజం వేశారు. శాఖాహారాన్ని స్వీకరించి, సహజ శివయోగాన్ని ప్రసరింపజేశారు.

బసవేశ్వరుడు 64 లక్షలకు పైగా వచనాలు రాసినప్పటికీ, కొన్ని వేలు మాత్రమే లభ్యమవుతున్నాయి. 'కాయకమే కైలాసం', 'జ్ఞానమే గురువు' వంటి వచనాలు కుల వ్యవస్థను ఛేదించి, ప్రేమ, సమానత్వం, న్యాయ విలువలను వ్యాప్తి చేశాయి. ఈ వచనాలు మానవతా మార్గాన్ని చూపాయి, సమాజాన్ని సరిదిద్దాయి, ధర్మం అంటే నిజాయితీ అని బోధించాయి. అన్ని భాషలలో అనువదించి, ఈ వచనాలను నేటి తరానికి అందించాలి. తెలంగాణ ప్రభుత్వం బసవ జయంతిని అధికారికంగా జరుపుతూ, ట్యాంక్ బండ్‌పై విగ్రహం స్థాపించి, వీరశైవ లింగాయత కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు వీరశైవ లింగాయతుల సర్వతోముఖ అభివృద్ధి కోసం కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి, యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. బసవ చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చడం, బీసీ జాబితాలో వీరశైవ లింగాయతులను చేర్చడం కాంగ్రెస్ ప్రభుత్వ ఘనత. భారత ప్రభుత్వం పార్లమెంట్ ప్రాంగణంలో బసవేశ్వరుని విగ్రహాన్ని, 2006లో 5, 100 రూపాయల నాణాలను విడుదల చేసింది. డాక్టర్ నీరజపాటిల్ కృషితో లండన్‌లో ప్రధాని మోడీ గారి చేతుల మీదుగా విగ్రహం ఆవిష్కరించబడింది.

# మావోయిస్టులతో చర్చలపై మీమాంస దేనికి?



దేశంలోని ప్రధాన మీడియా ప్రస్తుతం రెండు అంశాలను తీవ్రంగా చర్చిస్తున్నవి. ఒకటి కాశ్మీరులోని పహ ల్గంలో ఉగ్రవాద హంతకముఠా అమాయకులను అమానుషంగా చంపిన సంఘటన కాగా రెండోది మావోయిస్టులని ఏరి వేయటానికి వేలాదికేంద్ర బలగాలు కర్రిగుట్టలను దిగ్బంధం చేసిన విషయాలనే జనం గురించే చర్చించుకుంటున్నారు. రెండీంటిని ఒకే ఘాట కట్టలేము. కాశ్మీర్లో జరిగిన కిరాతకం నిర్ధాక్షిణ్యంగా అణచివేయాల్సింది. వారితో చర్చలు అంటూ ఏమీ లేవు వారు విదేశీ శత్రువులు.కానీ మావోయిస్టు సమస్య అలాంటిది కాదు. మావోయిస్టులు మన పౌరులు.మన పౌర సమాజంలో వచ్చిన అసంతృప్తి, అన్యాయాలకు సంబంధించిందిన అంశాలపై వారు పోరాడుతున్నారు. వారి సమస్య మన పరిధిలో ఉన్నదే. ఈ మధ్యకాలంలో మావోయిస్టులు కూడా తమ పోరాటాన్ని ఆపి ప్రభుత్వంతో చర్చలకు రావటానికి సిద్ధపడటం అనేది ఒక మంచి పరిణామం. దీని నందిపుచ్చుకొని ప్రభుత్వం సామరస్య పూర్వకంగా చర్చలు జరిపి సమాజంలో ప్రజాస్వామ్య వ్యవస్థను పతిష్టపరచటానికి దోహదపడాలని అందరూ కోరుకుంటున్నారు.మనకు అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం మావోయిస్టుల ప్రధాన కేంద్రాలను వేలాదికేంద్ర బలగాలు చుట్టుముట్టాయని, వారు ప్రస్తుతం స్థావరాలుగా ఏర్పాటు చేసుకున్న కర్రెగుట్టలను పూర్తిగా కేంద్రబలగాలు స్వాధీ నం చేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. గత నాలుగు రోజుల్లోనే 40 మందికి పైగా చనిపోయినట్లు తెలుస్తుంది. మావోయిస్టు ముఖ్య నాయకత్వం అంతా దిగ్బంధంలో ఉ న్నట్లు కూడా అర్థమవుతుంది. ఇప్పుడు ఏం జరుగుతుందో అని ఆందోళనతో జనాలు ఎదురుచూస్తున్నారు. మావోయిస్టులకుగత రెండు మూడు నెలలుగా మధ్య భారత దేశం లో భద్రతా దళాలకు మరియు మావోయిస్టుల మధ్య జరుగుతున్న కౌంటర్లు, ఎన్కౌంటర్లు పెద్ద చర్చనీయంగామారినవి. చత్తీస్గఢ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర , ఝార□ం డ్, తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లో వారానికి ఒకటో రెండో ఎన్కౌంటర్లు అవుతున్నవి. ఇరవై ముప్పై మంది మావోయిస్టులు మరియు మావోయిస్టులను బలపరుస్తున్న ఆదివాసులు చనిపోవడం జరుగుతుంది. 2026 మార్చి 31 నా టికి దేశంలో మావోయిస్టులు లేకుండా చేస్తానని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పదేపదే ప్రకటనలు చేస్తున్నాడు. నక్సలైట్లు ఇంత కిష్టమైన పరిస్థితిని చరిత్రలో ఎప్పుడు ఎ దుర్కోలేదు. ఇంత రక్షణ స్థితిలోకి నెట్టబడిందీ లేదు.

అయితే ఈ పరిణామాలన్నింటితో బాగా నష్టపోతుం ది మాత్రం ఆదివాసీలే. మావోయిస్టు దళాలలో ఎక్కువగా ఉన్నది ఆదివాసీలే .కాబట్టి చనిపోయిన వారిలో కూడా వారే ఎక్కువగా ఉంటున్నారు. పోలీసు వారికి ఇన్ఫర్మేషన్ ఇస్తున్నారనే పేరిట మావోయిస్టులు కూడా అనేకమంది ఆదివాసులనే చంపారు. కేంద్ర బలగాల మరియు మావోయిస్టుల రణరంగ క్షేత్రం మాత్రం దండకారణ్యమే. అక్కడి నివసించే వారిలో నూటికి 90 మంది ఆదివాసీలే. వారు అత్యంత పేదరికంతో నిరక్షరాస్యతతో అనారోగ్యాలతో అభివృద్ధి లేక అనాగరికంగా జీవిస్తున్నారు. మావోయిస్టుల ప్రవేశంతో ఆ ప్రాంతం అభివృద్ధి అయ్యే కంటే ఆటంకాలే అధికమయ్యాయి. ఎవరో కొంతమంది మావోయిస్టుల్లో చేరి కొంత చైతన్యం అయినా అత్యధికులు భయంతోనో ప్ర భుత్వ సహాయం పొందటం కొరకో బిజెపికి అలుకూలురు గా మారారు. గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో దండకారణ్యంలో ఉన్న అనేక నియోజకవర్గాలలో బిజెపి గెలవటాన్ని బట్టి దీన్ని మనం అర్థం చేసుకోవచ్చు. ఎవరు గెలిచినా ఎవరు ఓడినా ఆదివాసుల జీవితాలలో పెద్ద మార్పు లేదు. పైగా ఇప్పుడు జరుగుతున్న పరిణామాలు అన్నీ కూడా వారి జీవితాన్ని మరింత దుర్భరం చేస్తున్నవి.ఈ పరిస్థితిని గమనించి పౌర సమాజంలో ఉన్న మే ధావులు, సామాజిక ఉద్యమకారులు, పౌర హక్కుల నా యకులు, కవులు, రచయితలు ప్రభుత్వానికి మావోయిస్టు నాయకత్వానికి మధ్యవర్తిత్వం వహించి ఈపరిస్థితి మా ర్చాలని ప్రయత్నం చేస్తున్నారు. అందుకు జస్టిస్ చంద్ర కుమార్ నాయకత్వాన్ని ఒక పీస్ కమిటీ కూడా ఏర్పాటు చేశారు. మావోయిస్టులు స్పందించి తాము కాల్పులు విరమణ చేస్తామని అవసరమైతే ఆయుధాలు విసర్జన పై కూ డా చర్చిస్తామని ప్రకటించడం చాలా ప్రాధాన్యత కలిగిన అంశం. కేంద్ర ప్రభుత్వం ఈ అవకాశాన్ని అంది పుచ్చుకొని మావోయిస్టుతో గౌరవప్రదమైన చర్చలు చేసి వారిని ప్రజాతంత్ర ఉద్యమంలోకి రావడానికి అవకాశం కల్పిస్తే బాగుండేది. కానీ కేంద్ర ప్రభుత్వం మొండిగా ఉంది.ఈ సందర్భంగా నేను మావోయిస్టులను ప్రభుత్వం చర్చలకు పిలవాలని అదేవిధంగా మావోయిస్టులు సాయు ధ పోరాటాన్ని విసర్జించి ఎన్నికల్లో పాల్గొనాలని వీడియోలలో మాట్లాడుతూ చెప్పాను. పత్రికల్లో వ్యాసాలు రాశా ను. సోషల్ మీడియాలో కూడా చర్చల్లో పాల్గొన్నాను. ఎ న్నికల్లో పాల్గొనమని నేను మావోయిస్టులు అడిగినందుకు చాలా మంది నాపై విమర్శలు చేస్తున్నారు. నన్ను విమర్శించే వారు ఎన్నికల గురించి మారక్స్, ఎంగేల్స్, లెనిన్, మావో తదితర మార్చిస్టు మహెూపాధ్యాయులు ఏం చెప్పా రో ఒకసారి పరిశీలిద్దాం. 1848లో జర్మనీ చక్రవర్తి ఎన్నికల్లో కార్మిక వర్గం పాల్గొనలా? వద్దా? అన్న సమస్య ఎదురైనప్పుడు, భూస్వామ్య ప్రతినిధులు ఓడించటానికి బూ ర్జువా ప్రతినిధులకే ఓటు వేయాలంటాడు మార్క్స్.

1850 లో కమ్యూనిస్టు లీగ్ ఆమోదించిన పత్రాన్ని చూద్దాం. -21 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తికి ఓటు హక్కు ఉండాలి. -ఎన్నికైన పార్లమెంటు సభ్యులకు వేతనాలు ఇవ్వాలి. -కార్మిక వర్గం ఖచ్చితంగా ఎన్నికల బరిలోకి దిగాల్సిందే అని ఆ పత్రం పేర్కొన్నది. -ఎన్నికలను బహిష్కరించమని చెప్పటం అంటే బుర్జువా రాజకీయ పార్టీల కౌగిలిలోకి కార్మిక వర్గాన్ని పంపటమే అంటారు . అన్ని దేశాలలో కార్మిక వర్గ పార్టీలు ఏర్పడుతున్నాయి. ఎన్నికల వ్యవస్థలు వస్తున్నాయి.గెలిచినా ఓడినా అన్ని స్థానాల్లో కార్మిక వర్గం పోటీ చేయాలి అంటారు. చైనా విప్లవం 1921 ల ప్రారంభమై 1949 వరకు జరిగింది. వేలాదిమంది శత్రు సైన్యం తో చనిపోవడం జరిగింది .అనారోగ్యాలతో ప్రాణాలు కో ల్పోవడటం జరిగింది. లాంగ్ మార్చ్ జరుగుతున్న సందర్భంగా మావోను అమెరికా జర్నలిస్టు ఎడ్గార్ స్నో 'ఇన్ని ప్రాణాలు కోల్పోకుండా విప్లవం సాధ్యం కాదా' అని మా వోని అడుగుతాడు. అప్పుడు మావో 'మీ దేశం, బ్రిటన్, ఫ్రాన్స్ ,ఇటలీ తదితర యూరప్ దేశాల్లో ఉన్నట్టుగా మాకు కూడా ఎన్నికలు ఉన్నట్లయితే ఇంత రక్తపాతం జరగాల్సిన అవసరం ఏముండేది.ఇన్ని ప్రాణాలు పోవాల్సిన అవస రం ఏముండేది'. దేశంలో ఎన్నికల వ్యవస్థ లేనందుకు ఈ పరిస్థితి నెట్టబడ్డామని 'ఎడ్గార్ స్నోతో చెప్పింది 'చైనాపై అరుణతార 'అనే పుస్తకంలో ఎడ్గార్ స్నో యే రాసింది గమనించవచ్చు. మార్బిస్టు మహెూపాధ్యాయులంతా ఎన్నికల్లో పాల్గొంటాన్ని వ్యతిరేకించలేదు పైగా పాల్గొనాలని చెప్పారుప్రస్తుత పరిస్థితులలో నాకు మారక్స్,ఎంగిల్స్, లెనిన్, మావో చెప్పింది రైట్ అనిపిస్తుంది .మీకు తప్పనిపించవచ్చు .వాస్తవాలు కూడా నేను విధంగానే ఉన్నాయి కదా ?ఇప్పుడు మావోయిస్టులు మేము బూర్జువా ప్రభుత్వాలతో చర్చిస్తాము అని అంటున్నారంటే దాని నుండి మనం ఏమి నేర్చుకోవాలి ?మావోయిస్టులు భయపడి, ప్రాణాలు రక్షించుకోవటానికి శాంతి చర్చలు కావాలనుకుంటున్నారా? రాజ్యాధికారం కావాలని బయలుదేరిన వాళ్లు అనివార్యంగా వెనక్కి ఎందుకు రావాల్సి వస్తుంది?. అదే కదా మనం ఆలోచించాల్సింది . ఎన్నికల్లో కూడా మనం ఎలా గెలవాలని మనం ఆలోచించాలి కదా !.ప్రజలందరూ ఎన్నికలను ఎందుకు ఆమోదిస్తున్నారు ?అర్థం చేసుకోవాలి కదా !?.ఇంకా పాతకాలపు ఆలోచనలతోనే ఉంటే ఎలా? మారిన ప్రపంచాన్ని అర్థం చేసుకొని మనం మారకపోతే ఎలా? నేపాల్ అనుభవాలు, శ్రీలంక అనుభవాలు, లాటిన్ అమెరికా దేశాల అనుభవాలు ఏం చెప్తున్నాయో మనం నేర్చుకోవటానికి సి ద్ధంగా లేకపోతే ఎలా? మావోయిస్టులను నేను పిరికివాళ్లనుకోవడం లేదు. త్యాగమూర్తులుగానే భావిస్తా. అంతకైతే వాళ్ళ ఆలోచన విధానంలో తప్పు ఉంది. అది వాళ్ళు కూడా గుర్తిస్తున్నారు. అలా గుర్తించడం తప్పా? మత మూడస్తులలాగా మా బైబిల్ ఇలా చెప్పింది ,మా ఖురాన్ ఇలా చెప్పింది , భగవద్గీత ఇలా చెప్పలేదు అంటూ సనాతన వాదులులాగా ఉండాలని మీరు భావిస్తున్నారా? మార్బిజం అంటే నిరంతరం మార్పులకు అనుగుణంగా మార్పు చెందే సైన్స్. జడ పదార్థం కాదు. మేం పట్టిన కుందేటికి మూడే కాళ్లన్నట్టుగా ఉండకూడదు. రాచరికము, నియంతృత్వం, ఫ్యాసిజం ఉన్నప్పుడు, ఎన్నికలు లేనప్పుడు, సాయుధ పోరాటం అనివార్యమైన ఏకైక మార్గం. అప్పుడు ఇంకా ఏమి ఆలోచించినా తప్పవుద్ది. ప్రజలూ నివార్యమైందిగా భావిస్తారు. ఇప్పుడు ప్రజలకు ఎన్నికల నే ప్రత్యామ్నాయంగా కనబడుతుంది. అది ఫలితం ఇవ్వని రోజున వారంతట వారే తగు నిర్ణయాలు తీసుకుంటారనే విశ్వాసం మనకు ఉండాలి.అది కోల్పోయినప్పుడే ఇలాంటి ఆలోచనలు మనకు వస్తాయి. ఎన్నికలు లేనప్పుడు ఎన్నికలు కావాలని పోరాటం చేయడం కూడా విప్లవమే. అందుకే మారక్స్, ఎంగిల్స్, లెనిన్, మావోలు ఎన్నికల ప్రాధాన్యతను గుర్తించి వాటిని ఎలా ఉపయోగించుకోవాలో చెప్పారు. రాజ్యాధికార సాధనకి ఏకైక మార్గం సా యుధ పోరాటమే అనుకుంటే అది ఎప్పుడైనా చేయొచ్చు అనుకుంటే మరి మార్క్, ఎంగిల్స్ లే మరో ఇద్దరినో ము గ్గుర్నో జత చేసుకొని, ఒక దళంగా ఏర్పడి సాయిధ పోరాటం చేయాల్సి ఉండేనా? అలా చేయనందుకు వాళ్ళు పిరికి వాళ్ళా? లేదా రిజినిస్టులా? తుపాకీ పట్టిన వాడే విప్లవకారుడు, తుపాకీ పట్టటమే కాదు..

# మాయదారి మధ్యవర్తిత్వం



పిట్టపోరు పిట్టపోరు పిల్లి తీర్చిందన్న చందంగా రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపేందుకు నడుం బిగించిన అగ్రరాజ్యాధినేత ట్రంప్ ఏకపక్ష నిర్ణయాలతో పీటముడి మరింత బిగుసుకుంటున్నట్లుగా కనిపిస్తోంది. క్రిమియా విషయంలో రష్యాకు అనుకూలంగా ఆయన చేస్తున్న ప్రకటనలు ఇందుకు ఆజ్యం పోస్తున్నాయి. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం అనంతరం అధికారికంగా ఉక్రెయిన్ కు దఖలుపడిన క్రిమియా.. రష్యాకే చెందుతుందంటూ ట్రంప్ మహాశయుడు ప్రకటించడం విడ్డూరం కాక మరేమిటి? రష్యా దౌర్జన్యంగా క్రిమియాను ఆక్రమించిందన్న సంగతి ఆయనకు తెలియదనుకోవాలా లేక అంతర్జాతీయ సమాజం ఇప్పటికీ క్రిమియాను ఉక్రెయిన్ లో అంతర్భాగంగా పరిగణిస్తోందన్న వాస్తవాన్ని ఆయన విస్మరించారనుకోవాలా? నయానో భయానో యుద్ధాన్ని విరమింపజేసి, ఆ ఘనతను తన ఖాతాలో వేసుకునేందుకు ఉవ్విళ్లూరుతున్న అమెరికా అధ్యక్షుడు అందుకు అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాల పట్ల ప్రపంచ దేశాలు విస్తుపోతున్నాయి.కయ్యానికి కాలుదువ్విన రష్యా అధినేత పుతిన్ తరపున వకాల్తా తీసుకుంటూ, ఉక్రెయిన్ అధ్యక్షుడిపై చీటికీ మాటికీ ఒంటికాలిపై లేస్తున్న ట్రంప్ తీరు గర్హనీయం. పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియల అనంతరం ఉక్రెయిన్ అధ్యక్షుడితో భేటీ అయిన ట్రంప్%ొ% క్రిమియాను రష్యాకు అప్పగించేందుకు ఉక్రెయిన్ సిద్ధంగా ఉందంటూ విలేఖరుల ఎదుట ఏకపక్షంగా ప్రకటించడం ఆయన తెంపరితనానికి నిదర్శనం. తమ భూభాగాన్ని రష్యా పరం చేయడం అంత తేలిక కాదని, రాజ్యాంగంలో మార్పులు చేయడంతోపాటు దేశవ్యాప్తంగా ఓటింగ్ నిర్వహించవలసి ఉంటుందని ఉక్రెయిన్ చెబుతున్న మాటల్ని ఆయన ఖాతరు చేయకపోగా, క్రిమియాలో అధికశాతం ప్రజలు రష్యన్ భాషనే మాట్లాడతారనీ, ఆ ప్రాంతంలో రష్యా ఎంతోకాలంగా తమ సబ్ మెరైన్లను మోహరించినందున అది రష్యాకే చెందుతుందనీ చేస్తున్న వితండవాదం నివ్వెరగొలుపుతోంది. మధ్యవర్తిగా ఇరు దేశాలకు సామరస్య పరిష్కారాన్ని చూపవలసిన బాధ్యతను విస్మరించి, ఒక పక్షాన్ని ఇలా భుజానికెత్తుకోవడం సిగ్గుచేటు. రష్యన్ భాషను ఎక్కువమంది మాట్లాడుతున్నంతమాత్రాన దానిపై అధికారం ఆ దేశానికే చెందుతుందని తీర్పు ఇవ్వడం సమంజసమేనా? ప్రజాస్వామ్యయుగంలో దురాక్రమణలు, దౌర్జన్యాలకు తావులేదని ఆయనకు చెప్పేదెవరు? పైపెచ్చు, యుద్ధ విరమణకు తాము రూపొందించిన శాంతి ఒప్పందంలో క్రిమియాను చేర్చి, ఉక్రెయిన్ ను ఒప్పించేందుకు ఆయన సామ దాన భేద దండోపాయాలన్నీ ప్రయోగిస్తున్నారు.దక్షిణ ఉక్రెయిన్ లో నల్లసముద్రం వెంబడి ఉన్న క్రిమియా ఓ ద్వీపకల్పం. సముద్రజలాల్లో దేశసరిహద్దుల పరిరక్షణకు క్రిమియా కీలకం కావడంతో రష్యా ఎప్పటినుంచో ఈ ప్రాంతంపై కన్నువేసింది. అందులో భాగంగానే క్రిమియాలో తమ నౌకాదళ స్థావరాల ఏర్పాటుకు సంబంధించి ఉక్రెయిన్ తో గతంలో కీలకమైన ఒప్పందం కుదుర్చుకుంది. ఈమేరకు క్రిమియాలోని కీలకమైన సెవస్తోపోల్ నౌకాశ్రయాన్ని 2042 వరకూ రష్యన్ నౌకాదళం వినియోగించుకునేందుకు ఉక్రెయిన్ అంగీకరించింది. ఈ ఒప్పందాన్ని 2047 వరకూ పొడిగించుకునే వెసులుబాటు కూడా ఉంది. ఈ నౌకాశ్రయంలో పదిహేనేళ్లుగా రష్యన్ ఆధిపత్యమే కొనసాగుతుండగా, అది చాలదన్నట్లు 2014లో యావత్తు క్రిమియాను ఆక్రమించుకోవడం పుతిన్ దురహంకారానికి నిదర్శనం.అంతేకాదు, 2022లో ఉక్రెయిన్ తో యుద్ధం ప్రారంభించాక, తమ దళాలను ఎక్కువగా క్రిమియాలోనే మోహరించింది. దాంతోపాటు, క్రిమియాను చేజిక్కించుకున్నాక ఇప్పటివరకూ ఎనిమిది లక్షలమంది రష్యన్లు ఆ ప్రాంతానికి వలస రాగా, లక్షకు పైగా ఉక్రేనియన్లు ఇతర ప్రాంతాలకు తరలిపోయారు. క్రిమియాను స్థావరంగా చేసుకుని రష్యా సాగిస్తున్న దాడులను అడ్డుకునేందుకు ఉక్రెయిన్ గత్యంతరం లేని పరిస్థితుల్లో క్రిమియాపై దాడులు చేస్తోంది. రష్యాతో క్రిమియాను అనుసంధానించే కీలకమైన వంతెనను సైతం ఉక్రెయిన్ రెండు దఫాలుగా విచ్ఛిన్నం చేసింది.అమెరికా ఆధ్వర్యంలో ఒకవైపు శాంతియత్నాలు జరుగుతున్నా, పుతిన్ సంయమనం పాటించకుండా ఉక్రెయిన్ పై దాడులు జరుపుతూనే ఉన్నారు. రెండో ప్రపంచయుద్ధ విజయానికి 80వ వార్షికోత్సవం సందర్భంగా మూడు రోజులపాటు యుద్ధ విరమణను పాటిస్తున్నట్లు పుతిన్ ప్రకటించడం కంటితుడుపు చర్య మాత్రమే. ఆ తర్వాత మళ్లీ దాడులు ప్రారంభించరనే గ్యారంటీ ఏమీ లేదు. రష్యా దుందుడుకుతనానికి ముకుతాడు వేయవలసిన ట్రంప్ మహాశయుడు మాత్రం ఉక్రెయిన్ మెడలు ఎలా వంచాలా అన్నదే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆయా దేశాల చరిత్ర తెలియకుండా, అక్కడి సంస్కృతి సాంప్రదాయాల గురించి అధ్యయనం చేయకుండా, ప్రజల మనోభావాలను పట్టించుకోకుండా ఫలానా దేశాన్ని స్వాధీనం చేసుకుంటాం, ఫలానా దేశాన్ని నాశనం చేస్తామంటూ వదరుబోతు మాటలు మాట్లాడటం ఆయనకు ఒక అలవాటుగా మారింది. ఒక భూభాగాన్ని ఆక్రమించి దీర్ఘకాలం తమ అధీనంలో ఉంచుకున్నంతమాత్రాన అది ఆ దేశానికే చెందుతుందని తీర్పు చెప్పడానికి తనకున్న అర్హతలేమిటో ట్రంప్ ఆత్మావలోకనం చేసుకోవడం మంచిది.

# ఉదయాన్నే లేవను.. జిమ్‌కి వెళ్లను!



హీరోయిన్లు అంతా ఎంత అందంగా ఉంటారో చెప్పాల్సిన పనిలేదు. అందుకు కారణం నిత్యం ఫిట్ నెస్ ని కాపాడు కోవడం. ఉదాయాన్నే నిద్ర లేచి రన్నింగ్..వాకింగ్ లు చేయడం. జిమ్..యోగాలు చేయడం. పర్ఫెక్ట్ డైట్ ఫాలో అవ్వడం. ఇది సెలబ్రిటీ లైఫ్ స్టైల్లో ఓ భాగం. సెలబ్రిటీలు అంటే ఇలాగే ఉండాలి అని ఓ రూల్ కూడా రాసి పెట్టుకున్నారు. అందుకే 50 ఏళ్లు వచ్చినా అంత బ్యూటీగా కనిపిస్తుంటారు అన్నది వాస్తవంమరి ఉదయం లేవకుండా..జిమ్ కి వెళ్లకుండా అందంగా ఉండే హీరోయిన్లు ఎవరైనా ఉన్నారంటే? ముందుగా ఈ భామ పేరుచెప్పాల్సి ఉంటుందేమో. ఆమె ఎవరో కాదు ప్రియాంక మోహన్. ఈ బ్యూటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. అందమే అసూయ పడేంత అందం ఆమె సొంతం. పాలనురుగుల సౌందర్యం. ఆ కళ్లు.. ముక్కు... కను బొమ్మలు ఇలా ఒకటేంటి? ప్రియాంక అందానికి ఫిదా కాని కుర్రాళ్లంటూ ఉండరు. మరి ఇదంతా ఎలా సాధ్యమంటే చెప్పడం కష్టం.ఎందుకంటే ఆ సీక్రెట్ మాత్రం చెప్పలేదు. అందరిలా తాను జిమ్ కి వెళ్లనని...పని ఉంటే తప్ప ఉదయాన్నే నిద్రలేచే టైప్ కాదు అని తెలిపింది. దీంతో ఇదేదో బాగుందే ? అంటూ అందరూ ఆమెను గనుక ఫాలో అయ్యేరు. బొక్కబోర్లా పడతారు. హీరోయిన్ కాబట్టి ఆమె తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసేసుకుంటుంది.

ఉదయాన్నే లేవలనే కండీషన్ పెట్టుకోకుండా బ్యూటీకి సంబంధించి ఇతర వేళల్లో సమయాన్ని కేటాయిస్తుంది. కుర్రాళ్లకే ఇలా చమత్కారాలు విసురుతుంది. ఇక టాలీవుడ్ లో ఈ బ్యూటీ జర్నీ గురించి తెలిసిందే.

నాని గ్యాంగ్ లీడర్ సినిమాతో అమ్మడు తెలుగు తెరకు పరిచయమైన సంగతి తెలిసిందే. అటుపై శ్రీకరం అనే సినిమాలో నటించింది. ఈ రెండు సినిమాలు కూడా పెద్దగా ఆడలేదు. దీంతో ప్రియాంక కొన్నాళ్లు తమిళ్ సినిమాలే చేసింది. ప్రస్తుతం నానితోనే మళ్లీ %-%సరిపోదా శనివారం%-% అనే సినిమా చేస్తోంది. తమిళ్ లో బ్రదర్ అనే సినిమా చేస్తోంది.

# శ్రద్ధ హాట్ షో.. హీట్ పెరిగిపోతుందోచ్



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రద్ధా కపూర్.. ఎంత ఫేమస్ ఓ చెప్పనక్కరలేదు. ఆమె తన గ్లామర్ షోతో కుర్రాకారు మతిపోగొడుతూ.. అందాలను ఆరబోస్తూ ఉంటుంది. ఇక తాజా శ్రద్ధ తన ఎద అందాలతో మెస్మరైజ్ చేస్తోంది. శ్రద్ధా పోస్ట్ చేసిన లేటెస్ట్ పిక్స్ కు నెటిజన్లు ఫిదా అవుతున్నారు. తెలుగులో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సరసన జోడీగా నటించిన చిత్రం సాహెూ. ఈ ప్రభాస్ కు జోడీగా శ్రద్ధా నటించి మంచి మార్కులే కొట్టేసింది. సుజిత్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా కలెక్షన్ల పరంగా బాగానే అనిపించినా.. ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేక పోయింది. ఇక ఈ హీరోయిన్ తన గ్లామర్ షోలో తగ్గేదే లేదంటోంది. సోషల్ మీడియాను షేక్ చేసేలా గ్లామర్ పిక్స్ షేర్ చేస్తూ.. కుర్రాకారు గుండెల్లో మంట పుట్టిస్తోంది.

ఇక తన పిక్స్ తో తన పాపులారిటీని మరింత పెంచేస్తోంది.ఎప్పుడూ నెట్టింట యాక్టివ్ గా ఉండే ఈ భామ... తన వ్యక్తిగత విషయాలను షేర్ చేసకుంటూ తన అభిమానులను పలకరిస్తూ ఉంటుంది. అలాగే లేటెస్ట్ అవుట్ ఫిట్ లో అదిరిపోయే ఫొటోషూట్లు చేస్తూ.. ఫాలోవర్స్ ను పెంచుకునే పనిలో పడింది. ఇక శ్రద్ధా దాస్ తెలుగు ఆడియెన్స్ కు కూడా చాలా దగ్గరైందనే చెప్పాలి. ప్రభాస్ సరసన ఈ బ్యూటీ నటించి.. వీళ్ల కెమిస్ట్రీకి తెలుగు ఆడియెన్స్ అయితే ఫిదా అయ్యారనే చెప్పాలి. ఇక అంతకు ఆషిక్ 2 సినిమాలో నటించి సౌత్ ఆడియెన్స్ కు మరింత దగ్గరైంది. తెలుగులో చేసింది ఒక్కసినిమా అయిన శ్రద్ధా కపూర్ కు సౌత్ లో మంచి క్రేజ్ ఏర్పడింది.

మరోవైపు బాలీవుడ్ లోనూ వరుస చిత్రాల్లో నటించి నార్త్ ఆడియెన్స్ ను అలరిస్తూనే ఉంది.తాజాగా శ్రద్ధా పోస్ట్ చేసిన పిక్స్ లో శ్రద్ధా అందాలు ఆకట్టుకుంటున్నాయి. పింక్ డ్రెస్ లో శ్రద్ధా గ్లామరస్ గా ఉంది. ఎద అందాలు చూపిస్తూ టెంప్ట్ చేస్తోందీ ఈ భామ. శ్రద్ధా గ్లామర్ కు నెటిజన్లు ఫిదా అవుతున్నారు. లైక్ లు కామెంట్లతో పొగుడుతూ ఆకాశానికి ఎత్తుతున్నారు. ఇక దీనికి ఇట్స్ మండే..లెట్స్ స్లె టుడే అంటూ క్యాప్షన్ ఇచ్చింది.

# క్లోజప్ సెల్ఫీతో ఎద అందాలు చూపుతున్న క్యూటీ



లవ్ ఫెయిల్యూర్ సినిమాతో అప్పట్లో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ ఐశ్వర్య మీనన్. అప్పట్లో ఈ అమ్మడిని తెలుగు ప్రేక్షకులు పెద్దగా పట్టించుకోలేదు. ఆ తర్వాత తెలుగు లో ఈమెకు ఆఫర్లు రాలేదు. కానీ అప్పటి నుండి కూడా తమిళం.. కన్నడ మరియు మలయాళంలో సినిమాలు చేస్తూ కెరీర్ ను స్ట్రాంగ్ గా చేసుకుంది.

దాదాపు పదేళ్ల తర్వాత తెలుగు లో ఈ అమ్మడు రీ ఎంట్రీకి సిద్ధం అయ్యింది. యంగ్ హీరో నిఖిల్ నటిస్తున్న స్పై సినిమా లో ఈ అమ్మడు నటిస్తున్న విషయం తెల్సిందే.

ఐశ్వర్య మీనన్ హీరోయిన్ గా ఒక వైపు ఫుల్ బిజీగా ఉన్నా కూడా మరో వైపు ఇలా అందాల ఆరబోత విషయంలో రాజీ లేకుండా ఉంటుంది.

గతంలో స్కిన్ షో విషయంలో కాస్త మొహమాట పడ్డట్లుగా అనిపించినా కూడా ఇప్పుడు ఆ మొహమాటం ను పక్కకు పెట్టినట్లుగా వ్యవహరిస్తుంది.

హీరోయిన్ గా ఐశ్వర్య మీనన్ కి కమర్షియల్ సక్సెస్ లు.. ఆఫర్లు రావాలి అంటే కచ్చితంగా స్కిన్ షో చేయాల్సి ఉంది. అందుకే ఇలాంటి ఫొటోలను షేర్ చేస్తూ వస్తోంది.

తాజాగా ఇలా క్లోజప్ సెల్ఫీ తో అందాలను చూపిస్తూ యూత్ ఆడియన్స్ కు కన్నుల విందు చేస్తోంది. ఇంతకు ముందు థైస్ ను ఎక్స్ పోజ్ చేసి అలరించిన ఈ అమ్మడు ఈసారి ఎద సౌందర్యం ని చూపించి కన్నుల విందు చేసింది. ఈ అమ్మడి అందాల జోరు చూస్తూ ఉంటే తెలుగు లో స్పై తర్వాత చాలా బిజీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.



# బాత్‌టబ్‌లో చిత్రాంగద హొయలు

బాలీవుడ్ లో రెండు దశాబ్దాల కెరీర్ కి చేరువలో ఉంది చిత్రాంగదా సింగ్. కథానాయికగా చెప్పుకోదగ్గ బ్లాక్ బస్టర్స్ లో నటించిన చిత్రాంగద.. 2023లో సూర్మ అనే సినిమాతో నిర్మాతగా కూడా మారారు. చిత్రాంగదకు సోషల్ మీడియాల్లోను అసాధారణ ఫాలోయింగ్ ఉంది. దానికి కారణం ఏమిటో ఇదిగో ఇక్కడ ఉంది. చిత్రాంగద నటిగా ఐటమ్ క్వీన్ గా సుపరిచితురాలు. సోషల్ మీడియాల్లోను జరంత స్పీడ్ గానే ఉంది. నిరంతరం వేడెక్కించే హాట్ ఫోటోషూట్లను షేర్ చేస్తూ ఇన్ స్టాలో భారీ ఫాలోయింగ్ సంపాదించుకుంది. తాజాగా మరోసారి రెడ్ హాట్ లుక్ లో దర్శనమిచ్చింది. బాత్ టబ్‌లో రెడ్ హాట్ డ్రెస్ లో కనిపించిన చిత్రాంగద స్టన్నింగ్ ఫోజ్‌లు ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతున్నాయి. తాజా ఫోటోషూట్ తో మరోసారి చిత్రాంగద ఏం చేస్తోంది? అంటూ అభిమానులు ఆరాలు తీస్తున్నారు. నిజానికి చిత్రాంగద సింగ్ 19 ఏళ్ల కెరీర్ లో ఎన్నో విలక్షణ పాత్రలతో ఆకట్టుకుంది. కెరీర్ బండి నెమ్మదిగా సాగినా కానీ, కొన్ని చెప్పుకోదగ్గ విజయాలను ఖాతాలో వేసుకుంది. రెండు దశాబ్దాలకు చేరువైన ప్రయాణంలో.. అసలు తన ఆది అంతం గురించి ప్రశ్నిస్తే....ఇలా చెప్పింది. ‘‘నేను మోడలింగ్ చేసాను.. కొన్ని మ్యూజిక్ వీడియోలలో కనిపించాను. ఆపై నేను సంతోషంగా వివాహం చేసుకున్నాను. నేను బాలీవుడ్‌లోకి రావాలని అస్సలు ప్రయత్నించలేదు. నా బాలీవుడ్ అరంగేట్రానికి గుర్తుగా హజారోన్ ఖ్వైషీన్ ఐసీ నా విధిలో రాసి ఉందని నేను భావిస్తున్నాను. దర్శకుడు సుధీర్ మిశ్రా ఈ చిత్రంలో తన గీత (పాత్ర)గా మోడల్‌ను కోరుకోవడం లేదని తెలిసింది. ఆ పాత్ర ఆడిషన్స్ కోసం నరకయాతన పడ్డాడు. అతడు ఆ పాత్ర కోసం చాలా మంది (నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా) నటులను ఆడిషన్ చేసాడు. గుల్జార్ సాబ్ దర్శకత్వం వహించిన మ్యూజిక్ వీడియోలో నేను పనిచేసినందున సుధీర్ నన్ను కలవమని ప్రొడక్షన్‌లో ఒకరు సూచించారు. ఆ సమయంలో నేను నా (మాజీ) భర్త (గోల్ఫర్, జ్యోతి రంధవా) టోర్నమెంట్ కోసం కొరియాకు వెళ్లాల్సి ఉంది. అయితే నాకు ఈ కాల్ వచ్చాక నేను వెనక్కి తగ్గాను. ఆడిషన్స్ తర్వాత మోడల్ ఈ పాత్రలో నటించడం ఇష్టం లేదని దర్శకుడు అన్నారు. ఆడిషన్స్‌లో సుధీర్‌కి సహాయం చేస్తున్న స్వానంద్ (కిర్కిరే) ఆ ఆడిషన్‌లో నా డైలాగ్స్ ను ఎలా చెప్పాలనే దానిపై నాకు శిక్షణ ఇచ్చాడు. కే కే మీనన్ లాంటి స్టార్ సరసన నటించాల్సి ఉన్నందున అనుభవజ్ఞురాలైన కథానాయికను నటింపజేయాలనుకున్నాడు. అయితే చివరికి సుధీర్ నాలో కొంత స్పార్క్ చూసి నాతో కలిసి పనిచేయడానికి అంగీకరించాడు అని తెలిపారు. బాలీవుడ్ లోకి ప్రవేశించడానికి చాలా మంది చాలా కష్టపడ్డారని, కానీ బాలీవుడ్‌లో (స్మైల్స్) అడుగుపెట్టడానికి నేను పెద్దగా కఠినమైన సమయాన్ని ఎదుర్కోలేదని అన్నారు. చిత్రాంగద సింగ్ చివరిసారిగా నటించిన %-%బాబ్ బిస్వాస్‌లో తన పాత్రకు గుర్తింపు లభించింది. గ్యాస్‌లైట్ అనే చిత్రంలోను చిత్రాంగద నటించింది.